

## తొలిరోజు పది పరీక్షలు ప్రశాంతం

రామ్‌నగర్ మున్సిపల్ స్కూల్లో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

8 లో...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 18 మార్చి 2025 | పేజీలు 8

## ఎమ్మెల్యే ఉగ్రను ఆదర్శంగా తీసుకోవాలి

**కనిగిరి కంగారు మదర్ కేర్ యూనిట్ గురించి అసెంబ్లీలో ప్రస్తావన**

**ఉగ్రనరసింహారెడ్డిని అభినందించిన స్పీకర్, మంత్రి, ఎమ్మెల్యేలు**

కనిగిరి, మేజర్‌న్యూస్: అసెంబ్లీలో శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి ప్రాంత వైద్యశాలల గురించి ప్రస్తావించారు. ఇందుకు గాను సంబంధిత శాఖ మంత్రి సత్యకుమార్ సమాధానం ఇవ్వడమే కాకుండా ఎమ్యెల్యే ఉగ్రనరసింహారెడ్డిని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో పాటు అసెంబ్లీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, సహచర శాసన సభ్యులు అభినందించి ప్రశంసించారు. కనిగిరి తరహా మదర్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకాశం జిల్లాలోని శాసనసభ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.
ఉగ్రనరసింహారెడ్డిని తనతో సహా మిగిలిన శాసనసభ్యులు కూడా ఆదర్శంగా తీసుకోవాలి అని



మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేకంగా అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎందుకంటే కనిగిరి ప్రభుత్వాస్పత్రిలో కంగారు మదర్ కేర్ సెంటర్‌ను పూర్తిగా సొంత నిధులు, దాతల సహకారంతో నిర్మించారు. ఈ మదర్ చైల్డ్ కేర్ రాష్ట్రంలోనే మొదటగా కనిగిరిలోనే ఏర్పాటు చేయడం జరిగింది. ఇది చాలా అద్భుతంగా ఉంది. ఒక కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో కనిగిరిలో నిర్మించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ కనిగిరి హాస్పిటల్‌కు వెళ్ళి చూడాలనుకుంటున్నట్లు వెల్లడించారు. ఇదే తరహాలో అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే ఇలాంటి సేవ ముఖ్యం అన్నారు. అనంతరం స్పీకర్ రఘురామ కృష్ణ రాజు స్పందిస్తూ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమాధానం ఇవ్వటమే కాకుండా ఆదర్శంగా మా ఉగ్రనరసింహారెడ్డిని తీసుకోవాలన్నారు. మంత్రితో పాటు మరికొంతమంది శాసన సభ్యులను కూడా ఆ ఫెసిలిటీ చూపెడితే అది ఇంకెంతో మందికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని స్పీకర్ అన్నారు.

## వైద్యశాలల అభివృద్ధికి సహకరించాలి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే ఉగ్ర గళం**

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ప్రాంత సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అసెంబ్లీలో సోమవారం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కనిగిరి మార్చురీ శిథిలావస్థకు చేరి తొలగించడంతో పోస్టుమార్టం చేసేందుకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రస్తుతం పోస్ట్ మార్టం చేయడానికి కూడా అంటే పేషెంట్ మరణిస్తే ఈ పిహెచ్‌సి లోనే చేస్తున్నారని అక్కడ కూడా మార్చురీ సక్రమంగా లేకపోవడం వల్ల ఆ బాడీని తరలించాలంటే 10 నుంచి 20 వేలు ఖర్చు అయ్యే పరిస్థితి ఉందని చెప్పారు. గత ప్రభుత్వంలో విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను ఆర్భాటంగా ప్రారంభించారే గాని విద్యుత్ కనెక్షన్స్ గురుంచి పట్టించుకోలేదన్నారు. అక్కడ ఆయాలను కూడా నియమించ లేదు. విలేజ్ హెల్త్ క్లినిక్స్‌కు డాక్టర్స్ వెళ్తే అక్కడ డ్రెస్సింగ్ చేసిన తర్వాత క్లిన్ చేసే మెటీరియల్



కూడా లేని పరిస్థితి ఉంది. అంటే ఆ క్లీన్ చేసే పరి స్థితి కూడా అక్కడ డాక్టర్ చేసుకోవాల్సిన దుస్థితి ఉంది కాబట్టి ఆ విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో ఆయాలను ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. అంతే కాకుండా మందులు షార్టేజ్ ఉండడం వల్ల కొన్ని పిహెచ్‌సి లలో, విలేజ్ హెల్త్ క్లినిక్‌లో వైద్యం అందించేందుకు సమస్యగా ఉంది. ఇటీవల కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో దాతల సహకారంతో అభివృద్ధి చేశాం కానీ డాక్టర్స్ కొరత ఉందన్నారు. గతంలో ఈ హాస్పిటల్‌లో నెలకి 100 నుంచి200 సర్జరీలు జరిగేవని ప్రస్తుతం సిజేరియన్స్ చేసేందుకు మత్తు డాక్టర్ కూడా అందుబాటులో లేరని తెలిపారు. మత్తు డాక్టర్‌ని ఇవ్వగలిగితే సిజేరియన్స్ చేసే అవకాశం ఉంటుంది. మరొక హాస్పిటల్ నుంచి మత్తు డాక్టర్‌ను తీసుకువచ్చి దాతల సహకారంతో సిజేరియన్స్ చేయడం ప్రారంభించాం. కానీ గతంలో మాదిరిగా సిజేరియన్స్ జరగాలి అంటే వీలైనంత త్వరగా మత్తు డాక్టర్‌తో పాటు ఇంకా అవసరమైన డాక్టర్స్‌ను ఇక్కడకు బదిలీ చేసి పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి తోడ్పాటు అందించాలని కోరారు.



### కొండలు.. కుంటలు
## మింగేశారు

**పేదల, ప్రజల భూములు ఆక్రమించారు**

**వైసిపి నేతల అవినీతిని బయటకు తీస్తాం**

**మంత్రి అనగాని సత్యప్రసాద్**

రేపల్లె, మేజర్‌న్యూస్: వైసిపి పాలనలో భూ బకాసురులు పేదల, ప్రభుత్వ ప్రైవేటు భూములను ఆక్రమించారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శాసనమండలిలో జరిగిన చర్చ సందర్భంగా వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన కుంభకోణాలపై మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో జరగని కుంభకోణం లేదని అన్నారు. ల్యాండ్, శాండ్, లిక్కర్, ఎడ్యుకేషన్, గనులు ఒక్కటేమిటీ అన్ని రంగాలలో అవినీతి చేశారని చెప్పారు. వైసీపీ నేతలు చేసిన అవినీతిని పూర్తి స్థాయిలో నిగ్గు తేలుస్తామని అన్నారు రెవెన్యూ వ్యవస్థను సైతం జగన్మోహన్‌రెడ్డి అస్తవ్యస్తం మిగతా 3లో

## అన్నం తిని వెళ్లండి..

**'మీకోసం'లో అర్జీదారులకు భోజన వసతి**

**ఇప్పటికే రాగి జావ, అల్పాహారం సదుపాయాలు**

**భోజన వసతిని ప్రారంభించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమం 'మీకోసం' అదే స్ఫూర్తితో జిల్లాలో దీనిని మరింత ముందుకు తీసుకువెళ్తున్నారు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా. అర్జీల పరిష్కారంతో పాటు అర్జీదారులతో వ్యవహరించే తీరుపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇప్పటికే ప్రతి సోమవారం గ్రీవెన్స్‌లో రాగి జావ, స్నాక్స్ అందిస్తున్న అధికారులు, ఇప్పుడు భోజన ఏర్పాట్లు చేశారు.


**గౌరవ స్వాగతం:** వ్యయ ప్రయాసలకోర్చి వస్తున్న అర్జీదారులకు సమస్య పరిష్కరిస్తామని భరోసా మిగతా 3లో



## రైల్వే అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. సోమవారం పార్లమెంట్‌లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు. 1.26 వేల కిలో మీటర్ల రైల్వే లైన్లతో ప్రపంచంలోనే అగ్రగామిగా భారతదేశం అతి పెద్ద రైల్వే నెట్ వర్క్ కలుగుటకు కృషి చేస్తున్న మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2047- విజన్‌తో రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యంగా విశాఖపట్నం రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్ తదితర రైల్వే ప్రాజెక్టులకు మిగతా 3లో



సోమవారం రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన అల్పాహార విందులో సహచర పార్లమెంట్ సభ్యులతో పాల్గొన్న ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి

## బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలకు 10 నామినేషన్ దాఖలు

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్**

రేపల్లె, మేజర్‌న్యూస్: ఈనెల 26వ తేదీన జరగనున్న రేపల్లె బార్ అసోసి యేషన్ నూతన కార్యవర్గం 2025 - 26 సంవత్సరానికి గాను సోమవారం నాడు పదిమంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి న్యాయవాది గుజ్జార్లమూడి ప్రశాంత్ కుమార్ తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ప్రెసిడెంట్ పదవికి ఏ కొండ లరావు, జీవి గిరిధర్, ఉపాధ్యక్ష పదవికి వై సాంబశి వరావు, వాకావెంకట శివరామకృష్ణ ప్రసాద్,జాయింట్ సెక్రటరీగా పెద్దపల్లి జాన్ హానోక్, టీఎస్ దీనరాజు, కోశాధికారిగా అళ్ల సూరిబాబు, కార్యవర్గ సభ్యులుగా వై ధర్మతేజ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సభ్యులుగా సిహెచ్ కోటేశ్వరరావు, పి జే ప్రకాష్ లు నామినేషన్లు దాఖలు చేసినట్లు ప్రశాంత్ కుమార్ తెలి పారు. ఈనెల 18 తేదీ మంగళవారం ఉదయం 10:30 నుండి సాయంత్రం నాలుగున్నర వరకు నామినేష న్లు దాఖలు చేసుకునేం దుకు గడువు ఉందని ఆయన తెలిపారు.

## విశ్రాంత ఉద్యోగుల నిరసన



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు బాపట్ల తాలూకా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలపై ప్రధానమైన డిమాండ్లు ఎలా ఉన్నాయి. ది. 1-7-2018,1-1-2019 నాటి డిఎ బకాయిలను చెల్లించాలని,1-7-2023 తేదీతో పి.ఆర్.సి కమిషన్ వేయాలని, మధ్యంతర భృతి మంజూరు చేయాలని, విశ్రాంత ఉద్యోగులకు అడిషనల్ క్వాంటమ్, 70 సంవత్సరముల వారికి 10 శాతం,75 సంవత్సరముల వారికి 15 శాతం,80 సంవత్సరముల వారికి 20 % పునరుద్ధరణ చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ కార్డులతో ఉచిత వైద్యం అందించాలని, తాహసిల్దార్ కు, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సోమవారము అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యదశలో నున్న మీకు మీ యొక్క డిమాండ్లు నెరవేర్చవలసినదిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించగలనని తెలిపారు. కార్యక్రమంలో తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి వై.వి నరసింహారావు, పీవీ ప్రసాద్, సుబ్బారావు, రామకృష్ణ, బాపట్ల జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోడూరి ఏకాంబరీశ్వర బాబు, జనరల్ సెక్రెటరీ ఎన్. సిద్దయ్య, కోశాధికారి ఎం.వి బ్రహ్మం, చీరాల, బాపట్ల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పది తరగతి పరీక్షలు

**మండల పరిధిలో ఎనిమిది మంది గైర్హాజరు**





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలలో భాగంగా భట్టిప్రోలు మండల పరిధిలోని ఐదు పరీక్షా కేంద్రాలలో జరిగిన పరీక్షలకు 8 మంది గైర్హాజర్ అయినట్లు మండల విద్యా అధికారులు పి లాజర్,ఎన్ దేవరాజ్ లు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు పరీక్షా కేంద్రాల లో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయన్నారు. భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో 224 మంది గాను220 మంది పరీక్షలకు హాజరయ్యార న్నారు. వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 109 మంది గాను 107 గురు, పెదపులివర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 138కి 138హాజరయ్యార న్నారు. ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 90 మంది విద్యార్థులకు 89 మంది హాజరయ్యారని,కే-పల్లికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పరీక్షలలో 187 మందికి 186 మంది పరీక్షలలో పాల్గొన్నట్లు వారు తెలిపారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు భట్టిప్రోలు ఎస్ ఐ ఎం శివయ్య సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ లు పేర్కొన్నారు.

# అర్జీదారులకు ఆకలి సమస్య కాకూడదు: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల సమస్యలు తీర్చడమే కాకుండా వారి ఆకలి తీర్చే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చేపట్టారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమస్యలు విన్నవించు కోవడానికి వచ్చే అర్జీదారులకు జిల్లా కలెక్టర్ భోజన సౌకర్యాలను కల్పించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి దాదాపు రెండు మూడు వందల మంది ప్రతి సోమవారం వస్తూ ఉంటారు. ప్రజా సమస్యలపై సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల సమస్యలను చూచి చలించిన జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ కొచ్చే అర్జీ దారులకు భోజన సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనకు రూపకల్పన చేశారు. అందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ లో దాదాపు 200 మందికి అర్జీదారులకు భోజన సౌకర్యాలను అక్షయ పాత్ర ద్వారా భోజనం తయారు చేయించి అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 17 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు సోమవారం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి పరీక్షా కేంద్రాలలోకి ప్రవేశించే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపడం జరుగుతుంది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు, సహాయ సిబ్బందిని మినహా ఎవ్వరిని పరీక్షా కేంద్రాలలోకి అనుమతించడంలేదు. వారి గుర్తింపు కార్డు, హాల్ టికెట్ లను పరిశీలించిన తరువాతే అనుమతించడం జరుగుతుంది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరీక్ష ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్/ఇంటర్నెట్ సెంటర్లు మూసివేసే విధంగా నిర్వాహకులకు ఆదేశాలు జారీ చెయ్యడం జరిగింది. కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించిస్తున్నారు. పరీక్ష ముగిసాక ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి పటిష్ట ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగింది.

# ఈతేరులో ఎస్సీ, ఎస్టీ మహిళలకు సహజ సబ్బుల తయారీ శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల, బాపట్ల వారు ఐ సి ఏ ఆర్- షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ 2024-2025 సహకారంతో బాపట్ల జిల్లా ఈతేరు గ్రామంలో సోమవారం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన డాక్టర్ ఇ గౌతమి ప్రధాన పరిశోధకురాలు, సహ ప్రధాన పరిశోధకులు డాక్టర్ ఎస్ బ్లెస్సి సాగర్ - కె సౌజన్య మూడవ సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ ఇ గౌతమి మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ ప్రజలకు సహజ సబ్బుల తయారీ శిక్షణను ఇస్తారని, శిక్షణ అనంతరం స్వయంగా సబ్బులను తయారు చేయొచ్చునని తెలిపారు. బ్లిస్ బ్లూమ్ హెర్బల్స్ లక్ష్మి సోము మాట్లాడుతూ కృత్రిమంగా చేసిన సబ్బులు వాడకుండా సహజంగా సబ్బుల తయారీ చేసుకుని చర్మవ్యాధులు రాకుండా చూసుకోవచ్చునని, గృహిణులకు ఒక యూనిట్ పెట్టడానికి చదువు గాని లేదా ఆర్థిక స్థోమత గాని అవసరం లేదన్నారు. సుమారు 116 మంది గ్రామస్తులు పాల్గొని సహజ సబ్బుల తయారీ శిక్షణ పొందారు. షెడ్యూల్డ్ కులాల వారి ఆదాయ ఉత్పత్తి, జీవనోపాధి మెరుగుదల కొరకు జరిగిన మూడవ శిక్షణా కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, ఈతేరు గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగులకు రుణాలు ఇవ్వండి: షేక్ కాలేషా



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన జీవో ఎం ఎస్ నెం 43 ప్రకారం 5% కేటాయింపులో బీసీ కార్పొరేషన్ ద్వారా పలు సామాజిక వర్గాల వారిగా రుణాల దరఖాస్తులు స్వీకరించాలని మీకోసం పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు అర్జీ ఇచ్చారు. నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా. బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్య పరిష్కార వేదికలో 17.03.2025 న నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా దివ్యాంగులకు రిజర్వేషన్ కేటాయింపు విషయమై జిల్లా కలెక్టర్‌కు అర్జీ అందించారు. అనంతరం నిర్వహించిన పత్రికా సమావేశంలో కాలేషా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల బీ.సీ. కార్పొరేషన్ ద్వారా సబ్సిడి రుణాలకు దరఖా స్తులను ఆహ్వానం ఇచ్చి ఉన్నది. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాం గులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీ.వో. ఎం.ఎస్. నెంబర్. 43 ప్రకారం 5% రిజర్వేషన్ ఇచ్చి ఉన్నది. ఓ.బి. ఎం.ఎం.ఎస్. వెబ్సైట్‌లో దివ్యాంగుల కోట ప్రకారం దరఖా స్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు ఈరుపని.వెంకటేశ్వర్లు, సాలెహ, సుభాని పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో సద్వినియోగపరచాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: చెత్త సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో సద్వినియోగ పరచాలని ఎంపీడీవో బి. సింగయ్య అన్నారు. ఎంపీడీవో ఛాంబర్ లో గ్రామపంచాతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం సోమవారం జరిగింది. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చెత్త సంపద కేంద్రాల్లో వర్మి కంపోస్టు తయారు చేయాలన్నారు. ఇంటింటికీ చెత్త సేకరించాలని, రోడ్డుకు ఇరువైపులా పేడదిబ్బలను తొలగించాలన్నారు. నూరుశాతం ఇంటిపన్ను వసూలు చేయాలన్నారు. ఇంటి వద్దనే పని చేసేవారి వివరాలు, తదితర అంశాల పట్ల గ్రామపంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో ఈవోఆర్డీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో 168 మంది హాజరు

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని ఆయా ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న 179 మంది విద్యార్థుల్లో 168 మంది పరీక్షకు హాజరుకాగా 11 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఇఓ పులి లాజరు చెప్పారు. సోమవారం ప్రారంభమైన 10వ తరగతి పరీక్షల్లో ధూళిపూడి టిబి హైస్కూలులో 47 మంది విద్యార్థులకుగాను 43 మంది హాజరుకాగా 4 గైర్హాజరయ్యారన్నారు. ఉల్లిపాలెం జడ్‌పి హైస్కూలు 132 మంది విద్యార్థులకు గాను 125 మంది హాజరుకాగా 7 గైర్హాజరయ్యారని ఎంఇఓ లాజరు చెప్పారు.

## మొదటిరోజు ప్రశాంతంగా పది తరగతి పరీక్షలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ ఆర్. శోభా చంద్ తెలిపారు. మండలంలోని 4 పరీక్ష కేంద్రాలలో 677 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా వారిలో 11 మంది విద్యార్థులు పరీక్షకు గైహాజరు అయినట్లు ఆయన తెలియజేశారు. అలాగే ఆయా పరీక్ష కేంద్రాల వద్ద నిజాంపట్నం ఎస్సై కే .తిరుపతిరావు ఎవరిని వంద మీటర్ల లోపు అనుమతించకుండా ప్రతిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

## ఆదరణ 3 పథకం గురించి జిల్లా స్థాయి సమావేశం



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఆదరణ 3 పథకం జిల్లా స్థాయి సమావేశం ఈనెల 20 వ తేదీ నుండి 22వ తేదీ వరకు బాపట్ల అంబేద్కర్ భవన్ లో నిర్వహించినట్లు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సోమవారం తెలిపారు. 20వ తేదీన మేదర, బ్లాక్ స్మిత్, బ్రాస్ స్మిత్, వడ్రాంగి మరియు రజక, 21వ తేదీన టైలరింగ్, కుమ్మరి, శాలివాహన, నేత, సాధారణ శక్తి పనిముట్లు మరియు నాయి బ్రాహ్మణ, 22వ తేదీ స్వర్ణకారి, పాల వ్యాపారము, మత్స్యకార, వడ్డేర, మరియు మట్టి పని పై తెలిపిన తేదీల ప్రకారం ఉదయం 10 గంటలకు కుల సంఘ, వృత్తి సంఘ నాయకులు సమావేశంలో పాల్గొనవలసిందిగా ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తెలియజేశారు.

## ఆస్తి తీసుకొని, అన్నం పెట్టకుండా గెంటేసిన కొడుకుపై ఫిర్యాదు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని చాపలమడుగు, కొత్తపల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు కోటయ్య, తన కొడుకు ఉన్న ఆస్తిని తీసుకొని, అన్నం పెట్టకుండా గెంటేయడంతో, పలుమార్లు పోలీసులు హెచ్చరించినప్పటికీ పద్ధతి మార్చుకోకపోవడంతో చేసేది లేక మార్కాపురం స్థానిక సబ్ కలెక్టర్‌కు కురు వృద్ధుడు లింగం కోటయ్య ఫిర్యాదు చేశాడు.

# అన్నం తిని వెళ్లండి..




**మొదటి పేజీ తరువాయి** ఇస్తున్నారు కలెక్టర్. కలెక్టరేట్ ప్రాంగణంలోకి ప్రవేశించిన వారికి 'మీ సమస్య చెప్పండి.. అర్జీ రాస్తాం' అంటూ వారిని కూర్చోబెట్టి మాట్లాడటం దగ్గర నుంచి సంబంధిత శాఖ ఉన్నతాధికారుల వద్దకు, తరువాత కలెక్టరు వద్దకు వారిని తీసుకు వెళ్లేలా ప్రత్యేక సిబ్బందిని ఇప్పటికే నియమించారు. ఇందులో భాగంగా వారి వంతు వచ్చే వరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్‌లో కూర్చోబెట్టి మంచి నీరు, బిస్కెట్లు, రాగిజావ వంటివి అందిస్తున్నారు. అయితే సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వస్తున్న ప్రజలు ఆకలితో ఇబ్బంది పడకుండా వీటికి అదనంగా మంచి భోజనం పెట్టించాలని కలెక్టరు నిర్ణయం తీసుకున్నారు. భరోసాతో వీడ్కోలు: ప్రజలు చెప్తున్న సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టరు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తున్నారు. అంత మాత్రమే కాదు.. 'మీ కోసం' కార్యక్రమం మధ్యాహ్నం సుమారు 3 గంటల వరకు కొనసాగుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితులన్నింటినీ పరిగణనలోకి తీసుకుని అర్జీదారులకు భోజనం పెట్టేలా అన్న క్యాంటీన్ నిర్వాహకులతో చర్చించారు. ఈ క్రమంలోనే సోమవారం నుంచి అర్జీదారులకు కలెక్టరేట్‌లో భోజన సదుపాయాన్ని కల్పించారు. కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డిఆర్వో బి.చిన ఓబులేసులు అర్జీదారులకు భోజనం వడ్డించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సోమవారం 500 మందికి భోజనం పెట్టేలా చర్యలు చేపట్టారు. కలెక్టరు తీసుకున్న ఈ నిర్ణయంపై అర్జీదారులు హర్షం వ్యక్తం చేశారు.

**సహేతుకంగా పరిష్కరించాలి**

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం నిర్వహించిన 'మీ కోసం' కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఆర్. గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించాలని స్పష్టం చేసారు. 'మీ కోసం' కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు సహేతుక, శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రతిరోజు లాగిన్ అయి ఆన్‌లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో బి. చిన ఓబులేసు, డిప్యూటి కలెక్టర్లు జాన్సన్, పార్థసారధి, వరకుమార్, విజయజ్యోతి, కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొండలు.. కుంటలు మింగేశారు

**మొదటి పేజీ తరువాయి** చేశారని ఆరోపించారు. పురాణాల్లో ఒక్క బకారుసుడే ఉండేవాడని, జగన్ రెడ్డి పాలనలో ఒక్కొ ఊరికి ఒకరిద్దరికి మించి బకాసురులు ఉన్నారని గుర్తు చేశారు. కొండలు మింగిన బకారుసలు కొందరయితే...కుంటలు మింగే పిల్ల బకాసరులు మరికొందరని ఎద్దేవ చేశారు. నాటి పాలకుల అక్రమార్జనకు ఆకలికి ప్రభుత్వ భూములు సరిపోలేదన్నారు. అటవీ భూములను ఆక్రమించారని ప్రవాస ఆంధ్రుల భూములను పత్తా లేకుండా చేశారని మండిపడ్డారు.పాలకుడు అంటే ప్రభుత్వ, ప్రజల ఆస్తులకు సంరక్షుడు వ్యవహరించాలిని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం తన ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేల దగ్గర నుండి అందరూ భూ ఆక్రమణలకు పాల్పడ్డారని చెప్పారు. నేడు పాలకుడు అంటే ప్రజల ఆస్తులను దోచుకునే వాడన్నట్టుగా మారిందన్నారు. జగన్ రెడ్డి సర్కార్ లో ఉన్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి పెద్ద ఎత్తున భూదోపడీకి పాల్పడ్డారని తెలిపారు. చిత్తూరు జిల్లా పులిచర్ల మండలం మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని 104 ఎకరాల భూమిని కబ్జా చేసి విలాసవంతమైన భవంతిని నిర్మించుకున్నాడని చెప్పారు. ఒక్క ప్రాంతంలోనే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన భార్య స్వర్ణలత, కొడుకు ఎంపీ మిధున్ రెడ్డి, తమ్ముడు ద్వారకానాధరెడ్డి, వారి బినామీల చెరలో దాదాపు 238 ఎకరాల భూములు ఉన్నట్లు ప్రభుత్వ తనిఖీల్లో వెలుగుచూసిందని వివరించారు. తిరుపతి నడిబొడ్డున ఏకంగా రూ.100 కోట్లకు పైగా విలువైన మూడెకరాల బుగ్గమఠం భూముల్ని ఆక్రమించి దాని చుట్టూ దర్జాగా ప్రహరీ గోడ కట్టేశాడని అన్నారు. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం రాగానిపల్లి గ్రామంలో 982 ఎకరాల ప్రభుత్వ భూములను వైసీపీ ప్రభుత్వ కాలంలో పట్టాభూములుగా మార్చారు ఇందులో 600 ఎకరాలను మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు రాయించుకున్నారని తెలిపారు. తన కుంభకోణాలు బయటపడతాయని మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లను తగులబెట్టించినది పెద్దిరెడ్డి అన్నారు. 55 ఎకరాల ప్రభుత్వ, అటవీ భూములను అక్రమించిన సకల శాఖల సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డ అని చెప్పారు. ప్రభుత్వ భూములతోపాటు దళిత భూములను అక్రమించుకున్న ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చర్యలను ప్రస్తావించారు. 165 ఎకరాల పేదల భూములను మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆక్రమించుకున్నారని తెలిపారు. కడప జిల్లాల్లో జగన్ రెడ్డి బంధువుల భూదందా..దాదాపు 400 ఎకరాలకు పైగా అక్రమణలు ఉన్నాయని చెప్పారు. వైజాగ్ లో జగన్ రెడ్డి అండతో రెచ్చిపోయిన విజయసాయిరెడ్డి.... పెద్ద ఎత్తున ప్రభుత్వ, ప్రయివేట్ భూముల ఆక్రమణకు పాల్పడ్డారని తెలిపారు. మాచర్లలో ప్రజల, ప్రభుత్వ భూములను చెరపట్టి వెయ్యి కోట్ల రూపాయలు పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి నొక్కేశాడని చెప్పారు. అగ్రిగోల్డ్ భూములను కొట్టేసిన మాజీ మంత్రి జోగి రమేష్ ఇలా ఎక్కడ భూమి కనపడ్డా అంగుళం వదలకుండా కబ్జా పెట్టిన జగన్ రెడ్డి మూక వీరి అరాచకానికి భీతిల్లిన ప్రజలు వైసీపీని ఎన్నికల్లో మట్టి కరిపించారని తెలిపారు. ప్రజలనుకూలంగా పాలిస్తున్న కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ చట్టం రద్దు చేసామన్నారు.భూ సంబంద సమస్యలన్నింటనిక తగిన పరిష్కారం కబ్జాదారులను అరికట్టేందుకు భూకజ్జా నిరోధక చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# రైల్వే అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి


**మొదటి పేజీ తరువాయి** 89 వేల కోట్లతో 5,560 కిలో మీటర్ల మేర సాధించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో అమృత్ భారత్ క్రింద గుంటూరు డివిజన్‌లో 4 స్టేషన్లు, విజయవాడ డివిజన్‌లో -2 స్టేషన్లను ఆధునీకరణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని, నడికుడిటు శ్రీ కాళహస్తి రైల్వే లైన్ కనిగిరి వరకు పూర్తయినందున హైదరాబాదు నుండి కనిగిరి వరకు డెమో రైళ్ళను నడపాలని, కోవిడ్ సమయంలో నిలుపుదల చేసిన రైళ్లను అన్ని స్టేషన్లలో నిలుపుదల చేయాలని కోరారు. అన్ని రైళ్ళలో జనరల్ బోగీలు తక్కువగా ఉండి సాధారణ ప్రజలు పడు ఇబ్బందులు తొలగించుటకు అన్ని రైళ్ళలో జనరల్ బోగీలు పెంచాలని, ఒంగోలు టు దొనకొండ మరియు మార్కాపురం టు శ్రీశైలం నూతన రైలు మార్గాలను నిర్మించాలని, అన్ని రైళ్ళ భోగీలను ఆధునీకరించాలని, అన్ని రైల్వే కార్యక్రమాలకు సంబందిత పార్లమెంటు సభ్యులను విధిగా ఆహ్వానించాలని కోరారు.

# ప్రభుత్వ ప్రమాణికలను పరిగణలోకి తీసుకొని పనిచేయండి: కలెక్టర్




బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రగతిలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. సీఎంతో జిల్లా కలెక్టర్ రెండో సమీక్షలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వ ప్రామాణికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమం ప్రామాణికంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో, చురుకుగా పనిచేస్తుందని, ఆ దిశగా అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. విద్యాశాఖ, రోడ్లు భవనాలు, ఐటిఐ, మహిళా శిశు, సంక్షేమ శాఖ, మునిసిపాలిటీలలో చెత్త నిర్వహణ, వైద్య విధాన పరిషత్ శాఖలు పనితీరు సరిగా లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో సంబంధిత శాఖలు వెనుకబాటుపై ఆరా తీశారు. అధికారుల పనితీరు మార్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిర్లిక్తంగా ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. గడువులోగా సాధించాల్సిన ప్రగతి నివేదికలను పట్టించుకోకపోవడం సరికాదన్నారు. లోపాలను సవరించుకుంటూ అధికారులు ముందుకు సాగాలని మార్గ నిర్దేశం చేశారు. మాదకద్రవ్యాల ఉత్పత్తి, విక్రయాలపై ఉక్కు పాదం వేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లాలో మాదకద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణ వస్తున్నాయని, సమగ్ర విచారణ చేసి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆడిటోరియం కోసం అంబేద్కర్ యూత్ వినతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక అంబేద్కర్ ఆడిటోరియం, కమ్యూనిటీ హాలు, లైబ్రెరీ కోసం స్థలము ఏర్పాటు చేయాలని సోమవారం స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవోకి త్రిపురాంతకం అంబేద్కర్ యూత్ వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్వో, ఎంపీడీవో సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అంబేద్కర్ యూత్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆడిటోరియం ఉంటే దళిత సంఘాలు వారి పిల్లలు చదువుకోవటానికి, భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎమ్మార్వో, ఎంపీడీవో ఆడిటోరియం స్థలం మీద దృష్టి పెట్టి భవిష్యత్తు తరాల వారందరు మిమ్మల్ని గుర్తుపెట్టుకునేలా కమ్యూనిటీ హాల్ కోసం స్థలం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ యూత్ పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి మాతృమూర్తికి ఘన నివాళులర్పించిన పలువురు నేతలు



పొదిలి మేజర్ న్యూస్: టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాజీ మంత్రివర్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ ప్రకాశం జిల్లా వైయస్సార్సీపి మాజీ జిల్లా అధ్యక్షుడు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి ,మాజీ మార్కాపురం శాసనసభ్యులు కే.పీ నాగార్జునరెడ్డి, కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకున్నారు.

# 'త్వరగా ఎస్సీ వర్గీకరణ అమలు జరపండి'



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ త్వరలో అమలు చేసి రాష్ట్రంలో మాదిగ మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కోల్పోకుండా చూడాలని రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ కోరారు. సోమవారం ఒంగోలులోని ఎంఎస్‌పిఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ అంశం మీద చర్చించి త్వరలో అసెంబ్లీలో బిల్లు పెట్టాలని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జయ కుమార్ మాదిగ, విజయ్‌మాదిగ, ప్రసాద్‌మాదిగ, వంశీ మాదిగ ,ఏసోబు మాదిగ పాల్గొన్నారు.

# రామాయపట్నం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను సందర్శించిన సీటింగ్ స్క్వాడ్

ఉలవపాడు, మేజర్‌న్యూస్ఫ మండలంలోని రామాయపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సీటింగ్ స్క్వాడ్, ఎంఈఓ-2 పి.వి.రమణయ్య సోమవారం పర్యవేక్షించారు. మండలంలోని 4 సెంటర్లలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 635 మందికి 630 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ-2 తెలిపారు. రామాయపట్నం జడ్పీహెచ్‌ఎస్‌లో-1, శ్రీసాయి ఉన్నత పాఠశాలలో-2, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో-2 గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

# తంగేడుమళ్ళిలో 15 ఎకరాల వామి దగ్ధం

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తంగేడు మళ్ళి గ్రామంలో సోమవారం సంభవిం చిన అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన సరిమెల్ల భాస్కరరావు నాగేష్‌లకు చెందిన 15ఎకరాల ఓరి వామి ప్రమాదవశాత్తు దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# నా బిల్లు చెల్లించకపోతే ఆత్మహత్యే శరణ్యం

- అంగన్వాడి భవనం కట్టి ఆరేళ్లు దాటినా ఎంబుక్ చేయని అధికారులు
- పెరాలసిస్ వ్యాధితో మంచానికి పరిమితమయ్యా..
- నాకు ఆరోగ్యం సరిగా లేదు
- కలెక్టర్ మేడం మీరైనా స్పందించి నాకు రావలసిన బిల్లులు ఇప్పించండి



పామూరు, మేజర్‌న్యూస్: పెరాలసిస్ వ్యాధితో బాధపడుతూ మంచానికి పరిమితమయ్యా నాకు ఆరోగ్యం బాగాలేదు కుటుంబ పోషణ జరగడం కష్టంగా ఉంది. అధికారులు సత్వరమే తనకు రావలసిన బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్యే శరణ్యం అంటూ తూర్పు కోడిగుడ్లపాడు టిడిపి మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు నూతంగి శివ శంకర్ వాపోయారు. మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో గత టిడిపి ప్రభుత్వంలో అంగన్వాడి భవన నిర్మాణం ప్రారంభించి కాంట్రాక్టర్ మధ్యలో వదిలేశారు. అదనపు గ్రాంట్‌తో రెండు లక్షల 50 వేలతో తాను అంగన్వాడి భవన నిర్మాణాన్ని పూర్తి చేశానన్నారు. అప్పుడు పంచాయతీరాజ్ అధికారులను ఎంబుక్ చేసి బిల్లులు చెల్లించమని అడగగా చెల్లిస్తామంటూ కాలయాపన చేస్తూ వచ్చారు. ఇంతలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తనకు ఎంబుక్ చేయకుండా నానా అగచాట్లు చేశారు. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులను సంప్రదిస్తే స్పందించే నాధుడు కరువయ్యారన్నారు. ఐదేళ్ల నుంచి నాకు పెరాలసిస్ వ్యాధితో బాధపడుతూ మంచానికి పరిమితం అయ్యా. కలెక్టర్ మేడం మీరైనా చొరవ తీసుకొని నాకు ఏంబుక్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకొని సత్వరమే ఎంబుక్ చేయించి నాకు బిల్లులు మంజూరు చేసి ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన నన్ను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్: జిల్లాలో మిర్చి పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన మిర్చి పంటను కొనుగోలు చేయాలని రైతులు అర్జీ ఇచ్చారన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని కలెక్టర్ తెలియజేశారు. జిల్లాలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించ దానికి తీసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను గడువులోగా పరిశీలించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ ,బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ దేవదత్తు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలి: ఎస్పీ



బాపట్ల మేజర్ న్యూస్: అర్జీదారుల పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వయస్సు కలిగిన మాజేటి శంకర్ కుమార్ అను వ్యక్తి కాలికి గాయమై నడవడానికి ఇబ్బంది పడుతు తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చినాడు. సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న ఎస్పీ స్వయంగా అతడి వద్దకే వెళ్ళి అతడి సమస్యను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఎంతో బాధతో వారి సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కార్యాలయాలకు వస్తుంటారని, వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సహృదయ భావంతో మాట్లాడి వారి సమస్యలను విని వాటిని పరిష్కారం చేస్తామనే భరోసా వారికి కల్పించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# 1.87 కోట్లతో అభివృద్ధి పనులు: చైర్‌పర్సన్ కట్టా మంగా





రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు కోసం ఒక కోటి 87 లక్ష రూపాయల నిధులతో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు మునిసిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ తెలిపారు. సోమవారం రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్పర్సన్ కట్టమంగ అధ్యక్షతన కౌన్సిల్ హాల్ నందు జరిగింది. సమావేశానికి 31 మంది కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులతో కలిపి సభ్యులు ఉండగా కేవలం ముగ్గురు మహిళా కౌన్సిలర్లు, ఇద్దరు వైస్ చైర్మన్ తో ఐదుగురు మాత్రమే కౌన్సిల్ సమావేశానికి హాజర య్యారు. మిగిలిన 26 మంది కో-ఆప్షన్ కౌన్సిల్ సభ్యులు గైర్హాజరు అయ్యారు. సమావేశం 11 గంటలకు ప్రారంభం కావలసి ఉండగా 12 గంటలకు ప్రారంభమై 15 నిమిషాలలోనే 65 అంశాలను హాజరైన కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ సమావేశంలో తెలిపారు. వేసవి దృష్ట్యా పట్నంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు, అందించేందుకు గాను పది లక్షల ఇరవై ఏడు వేల రూపాయలు ఖర్చు చేసేందుకు మురుగు కాలువలలోసిల్టుతొ లగించేందుకు 13 లక్షల రూపాయలు. త్రాగునీరు సమస్య తల ఎత్తకుండా అవసరమైన వార్డుల లో చేతిపంపులు మంచినీటి ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేసేందుకు 14 లక్షల 30 వేల రూపాయలు. పలు వార్డుల్లో నూతనంగా సిసిరోడ్లు, డ్రైనేజీలు నిర్మించేందుకు సుమారు 82 లక్షల రూపాయలు ఖర్చు చేసేందుకు మురుగుపారుదల వ్యవస్థ మెరుగుపరిచేందుకు 19. 32 వేల రూపాయలు, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా వార్డులలో వీధులలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు బ్లీచింగ్ చల్లేందుకు,11 లక్షల 50 వేల రూపాయలు నిధులు ఖర్చు చేస్తూ కౌన్సిల్ సభ్యులు సమావేశంలో ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ విశ్వనాథ్ గుప్త, కమిషనర్ సాంబశివరావు, మేనేజర్ శివప్రసాద్, డి ఈ ఈ మధుసూదన్ రావు, ఏఈలు రోహిణి, జాన్ శామ్యూల్,ఆర్వో రత్నాంజలి, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డదారుల్లో అక్రమార్జన







- అగ్రిగోల్డ్ జామాయిల్ తోటలు స్వాహా
- చీకట్లో కర్ర అక్రమ రవాణా
- అధికారుల అండదండలతో సొమ్ము చేసుకుంటున్న నేతలు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ, పోలీసు అధికారులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో గతంలో అగ్రిగోల్డ్ సంస్థ వేసిన జామాయిల్ తోటలు కొందరు నాయకులకు అక్రమ ధనార్జనకు తెరదీసి యథేచ్ఛగా అక్రమంగా రవాణా చేస్తూ కోట్లాది రూపాయలు జేబులు నింపుకుంటున్నా రెవెన్యూ, పోలీసు అధికారులు మౌనపాత్ర వహించడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పెదరాజుపాలెం, కంభంపాడు, కోవిలంపాడు, చింతపూడు, కోమట్లగుంట్ల, నాగులవరం, రెడ్డిగారికొత్తపల్లె, అగ్రహారం, గుంతచెన్నంపల్లె, అయ్యలూరివారిపల్లె, నల్లమడుగుల తదితర గ్రామాల్లోని అగ్రిగోల్డ్ సంస్థ ప్రతినిధులు గతంలో జామాయిల్ తోటలకు రైతుల నుండి కొలుకు తీసుకున్న భూములు ప్రభుత్వ భూముల్లో జామాయిల్ మొక్కలు నాటారు. గతంలో వేసిన జామాయిల్ మొక్కలు ఇప్పటివరకు ఒకటి,రెండుసార్లు కటింగ్ చేశారు. ఇటీవల గత సంవత్సరం కాలం నుండి జామాయిల్ కర్రకు అధికధర రావడంతో కొందరు నాయకులు యథేచ్ఛగా అక్రమ సంపాదనకు తెరదీసి కొందరు ముఖ్యనాయకులు సిండికేటుగా ఏర్పడి రెవెన్యూ, పోలీసు అధికారుల సహకారంతో అక్రమ రవాణా చేస్తూ కోట్లాది రూపాయలు జేబులు నింపుకుంటున్నట్లు అగ్రిగోల్డ్ జామాయిల్ అక్రమ రవాణాలో పలువురు నాయకులు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు గతసంవత్సర కాలం నుండి జరిగిన అగ్రిగోల్డ్ జామాయిల్ మొక్కలు నరికివేత రవాణాపై సమగ్ర విచారణ జరిపి అక్రమ సంపాదన చేసిన నాయకులపై చర్యలు తీసుకుని రికవరీ చేయాలని పలువురు కోరుతున్నారు. మండలంలో సుమారుగా వేలాది ఎకరాల్లో వేసిన జామాయిల్ మొక్కలు అక్రమార్కులకు అంది వచ్చిన అవకాశంగా ఉపయోగించుకుంటున్న జామాయిల్ అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఆదాయానికి లబ్ధిచేకూర్చాలని రాష్ట్రంలో అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తున్న ప్రభుత్వపెద్దలు వెంటనే జామాయిల్ కర్రల అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసి జామాయిల్ తోటలు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి జాబ్ ఫెయిర్‌కు విశేష స్పందన





మార్టూరు, మేజర్ న్యూస్:ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్ కో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ ఫెయిర్ కు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ ఫెయిర్ కు 220 మంది యువతీ యువకులు హాజరు కాగా 55 మంది సెలక్ట్ అయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి మార్టూరు మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు పూలమాల వేసి ఇంటర్వ్యూలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సొంత ఖర్చులతో ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేసి,దానికి అనుసంధానంగా మరో కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకుని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఏపీ లో యువతకు రానున్న మంచి భవిష్యత్తు ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అభ్యర్థులకు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఉపాధి ఎక్కువగా ఉండే కోర్సులను నేర్చుకోవటంతో పాటు ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. క్రమశిక్షణ పట్టుదల కఠోర శ్రమతో అనుకున్న లక్ష్యాలు సాధించవాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ కో కార్తీక్, బెజ్జం అఖిల్, మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆడుసుమల్లి శ్రీను, సీతారామయ్య, శ్రీను లు పాల్గొన్నారు.

# చేనేతకు రెండు వేల కోట్లు కేటాయించాలి: బాలాజీ



భట్టిప్రోలు మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించి చేనేత రంగానికి రూ 2 వేల కోట్లు కేటాయించాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు రథం సెంటర్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు.తొలుత సీనియర్ చేనేత కార్మికుడు కె. పార్థసారథి మహాత్మా గాంధీ విగ్రహానికి చిలపల దండ వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమ ప్రభుత్వం అధికారంలోని కి వస్తే చేనేత కార్మికులకు మెరుగైన సేవలను అందించేందుకు బడ్జెట్ కేటా యింపులు ఉంటాయని హామీ ఇచ్చి అధికారం లోకొచ్చిన కూటమి ప్రభుత్వం గత నెల 28న ప్రవేశపె ట్టిన బడ్జెట్లో చేనేతకు రూ 138 కోట్లు కేటాయించి కార్మికులకు,చేనేత రంగానికి తీరని అన్యాయం చేసిందన్నారు.చేనేత సహకార సంఘాలకు పలు రాయితీల రూపంలో ప్రభుత్వం చెల్లించవలసిన రూ 172 కోట్ల కు సంబంధించి బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. చేనేత పరిశ్రమ రక్షణ కోసం, కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్ ను సవరించి వేల కోట్ల రూపాయలు కేటాయించాన్నారు.



## వాసవి జాగృతి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: వాసవి జాగృతి క్లబ్ మార్కాపురం వారి వాసవి మాత అభిషేకం, శాంతి హోమం కార్యక్రమం అనంతరం వాసవి జాగృతి క్లబ్ మార్కాపురం తొలి కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా 400 మంది హర్షధ్వానాల మధ్య 800 కనుసైగల నడుమా విజయవంతం చేసుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆర్యవైశ్యుల వ్యాపార అభివృద్ధి డెవలప్మెంట్ మీటింగ్ చాలా సక్సెస్ అయినట్లు జాగృతి క్లబ్ మార్కాపురం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్యన్ డాక్టర్ టి.వేణుగోపాల్, వాసవి వ్యాపార వికాస్ కోఆర్డినేటర్ రంగా చంద్రశేఖర్ తదితర నాయ కులు విచ్చేశారు. వాసవి జాగృతి క్లబ్ అధ్యక్షురాలిగా గుడిగుంట్ల రేవతి కార్యదర్శిగా మాకం భాస్కర్ కోశాధికారిగా ఇమ్మడిశెట్టి ప్రశాంతి పదవీ బాధ్యతలను స్వీకరించి విచ్చేసిన వారి అందరి శుభాకాంక్షలు అందుకున్నారు అమ్మవారి దీవెనలు స్వీకరించారు. గోల్డ్‌హౌసి విజేతగా పువ్వాడ ప్రవల్లిక, నాయుడు బజారువారు సొంతం చేసుకున్నట్టుగా తెలియజేశారు.

## జార్జిఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రతిభ




మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక జార్జి ఫార్మసి కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు ఎం.యాస్మిన్ బేగం, టి.యశోద లక్ష్మి, ఎస్‌కే ఆసిఫా, బి.కాత్యాయని, ఆర్.పద్మలత, ఈనెల 15వ తేదీన నరసరావుపేటలోని చెన్నుపాటి ఇండో అమెరికన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాల వారు నిర్వహించిన నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఇచ్చిన థీమ్ నందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో రెండవ బహుమతిని మార్కాపురం జార్జి బీఫార్మసీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థినిలు గెలిచి ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.రాజా జయరావు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ వై.సునీత తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే.అశోక్, ముజీబ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి రాణి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన పి.బాల సత్యంరెడ్డి కుమార్తె వివాహం ఆదివారం రాత్రి కనిగిరిలోని పవిత్ర ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబూరావు సతీమణి కదిరి రాణి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్తా వ్యవస్థాపక అధ్యక్షులు చందు శ్రీనివాస్ సతీమణి మాధవి, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, ముత్యాల ప్రతాప్ ఉన్నారు.

# మసీదుల వద్ద పరిశుభ్రతా చర్యలు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని మసీదుల వద్ద పరిశుభ్రతా చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రార్థనలు నిర్వహించుకునేందుకు మసీదులు వద్దకు వచ్చే ముస్లింలకు ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీ తరపున చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశించారని, ఆయన సూచనలు మేరకు పట్టణంలో మసీదుల వద్ద చెత్త, వ్యర్థాలను, పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అందులో భాగంగా పట్టణంలోని ఏడవ వార్డు ఆలీ మసీదు వద్ద సోమవారం శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్‌తో కలిసి మసీదు పరిసర ప్రాంతాల లోని చెత్త, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా



ఉంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే మసీదుల నిర్వాహకులు మున్సిపాలిటీని సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటరీ కార్యదర్శి పవన్, మేస్త్రి రత్తయ్య పాల్గొన్నారు.

# శ్రీహరికోటలోని షార్‌ను సందర్శించిన విద్యార్థులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: జిల్లాసమగ్రశిక్షా యస్.పి.డి, జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా సైన్స్ అధికారి టి.రమేష్ పర్యవేక్షణలో శ్రీహరికోటలోని షార్ కేంద్రాన్ని బెంగుళూరులోని జవహర్ లాల్ నెహ్రూ నక్షత్రశాలను, విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ టెక్నాలజీ సైన్స్ మ్యూజియంను చీమకుర్తి మండలంలోని బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పోకూరి జలజాక్షి, పాదిలి విష్ణువర్ధన్,చీమకుర్తికి చెందిన సోమా వెంకట లావణ్య,గుండా సుమిత్ర లకు ఈ టూర్ అవకాశం లభించింది.అంతరిక్ష విశేషాలు, రాకెట్ ప్రయోగశాల తీరుతెన్నులు, జవహర్ లాల్ నెహ్రూ నక్షత్రశాలలో చుక్కల లోకపు వింతలు నిజంగా మేము ఆకాశంలో ఉన్నామనే భావన, విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ టెక్నాలజీ సైన్స్ మ్యూజియంలో వర్కింగ్ మోడల్స్, ప్రయోగశాలను ఎంతో ఆసక్తికరంగా తిలకించామని బండ్లమూడి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని పోకూరి జలజాక్షి యాత్రా విశేషాలను ఆనందంతో తెలియజేసింది.

# వెలుగొండ ప్రాజెక్టుకు 1500 కోట్ల నిధులు కేటాయించాలి




పెద్దారవీడు, మేజర్‌న్యూస్: బడ్జెట్‌లోనే వెలిగొండ ప్రాజెక్టుకు 359 కోట్ల రూపాయలను సవరించి కనీసంగా 1500 కోట్ల పైన నిధులు కేటాయించాలని సిపిఎం ప్రజా చైతన్య జీపు యాత్ర ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య డిమాండ్ చేశారు. 2026 వరద సీజన్ నాటికి నీరు విడుదల చేయాలంటే ఈ బడ్జెట్లో తప్పనిసరిగా 1500 కోట్ల రూపాయలు పైగా బడ్జెట్‌ను కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీన గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గత నాలుగు రోజులుగా మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో జీపు యాత్ర సాగుతుంది. అందులో భాగంగా సోమవారం మార్కాపురం పట్టణంలో జీపు యాత్ర నిర్వహించడం జరిగింది. మార్కాపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సెంటర్లో జీపు యాత్రను ఉద్దేశించి వారు మాట్లాడారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఆధీనంలోనే మెడికల్ కళాశాలను నిర్మించాలని, ప్రైవేట్ మెడికల్ కళాశాల వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని, వైద్యం అత్యంత ఖరీదైన వస్తువుగా ప్రైవేట్ యాజమాన్యం నిర్వహిస్తుందని అన్నారు. ఈనెల 20 తేదీన మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు నిరసన కార్యక్రమాన్ని మార్కాపురం పట్టణం, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ జీపు జాత కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డికెయం రఫీ, సిపిఎం నాయకులు పందిటి రూబేను, గుంటూరు కొండయ్య, కట్టా సుబ్బారావు, నిర్వాసితులు వెంకటేశ్వర్లు, బాల పిచ్చయ్య అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# పవన్‌పై పంచాయితీ కార్మికుల నిరసన

పెద్దారవీడు, మేజర్ న్యూస్: గుడులు, గోపురాలు అంటూ తిరగడం కాదు,మీ శాఖలో పనిచేస్తున్న మా కార్మికుల సమస్యలను పరిష్కరించండి. 9 నెలలుగా మేము పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న పవన్ ని అపాయింట్మెంట్ అడుగుతూనే ఉన్నాం. అయినా సరే ఆయనను కలిసే అవకాశం మాకు ఇవ్వలేదు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు లేవు, జీవిత భీమా, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సదుపాయాలు ఏమీ లేవు, తక్షణమే దీనిపై ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం



చేయకపోతే మా ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిక చేశారు.

## డ్రోన్లతో అసాంఘిక కార్యకపాలకు చెక్

కొండపి, మేజర్‌న్యూస్: పోలీసు వ్యవస్థ డ్రోన్లు వినియోగించి అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టనున్నట్లు కొండపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సోమశేఖర్ తెలిపారు. కొండేపి సర్కిల్ పరిధిలో ఉన్న సబ్ ఇన్స్పెక్టర్లకు, సిబ్బందికి డ్రోన్ వినియోగం మీద సోమవారం సిఐ సోమశేఖర్ ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. డ్రోన్లతో అసాంఘిక కార్యక్రమాలను నివారించడం, ట్రాఫిక్‌ను రెగ్యులేట్ చేయడం, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి అనుమానాస్పద ప్రదేశాలను చెక్ చేయడం, వ్యక్తుల మీద నిఘా పెట్టడం మొదలు చర్యలను చేయవచ్చని తెలపడం జరిగింది. సర్కిల్ పరిధిలోని ఎస్ఐలకు, సిబ్బందికి కచ్చితంగా డ్రోన్ వినియోగించడంలో తర్ఫీదు కలిగి ఉండాలని చెప్పి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నారు.

## 23న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈనెల 23వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో కే రాఘవేంద్ర తెలిపారు. కావున సర్పంచులు, జడ్పీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులందరూ వారి వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఎంపీడీవో రాఘవేంద్ర కోరారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి సంతమాగులూరులో రెండు సెంటర్లు ఏల్చూరు మక్కెనవారిపాలెంలో ఒక్కొక్క సెంటర్ మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలలో 701మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా సోమవారం 698 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఎంఈఓ వి కోటేశ్వరరావు తెలిపారు.

## 21 నుంచి వెలుగొండలో జాతీయస్థాయి ఎడ్లు బల ప్రదర్శన పోటీలు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గార్లదిన్నె పంచాయతీ వెలుగొండ క్షేత్రంలో తిరునాళ్ల సందర్భంగా ఈనెల 21నుంచి 23తేది వరకు జాతీయ స్థాయి ఎడ్ల బండలాగు పోటీలు జరుగుతాయని ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, టీడీపీ మండల నాయకులు జవ్వాజి బాసాపతి నాయుడు తెలిపారు. మేకలవారిపల్లి రెడ్ల సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 21న జరిగే ఆరుపండ్ల సైజు విభాగం పోటీలకు రూ.500లు ఎంట్రీ ఫీజు , 22న జరిగే న్యూ కేటగిరి ఎడ్ల విభాగం పోటీలకు ఎంట్రీ ఫీజు 700 రూపాయలు చెల్లించాలి. సీనియర్ భాగం ఎడ్లు బండ లాగుపోటీలకు ఎంట్రీ ఫీజు ?1000 చెల్లించాలని, ప్రథమ, ద్వితీయ,తృతీయ, నాలుగవ,ఐదవ, ఆరవ బహుమతులు ఉంటాయని తెలిపారు. పూర్తి వివరాలకు 800 8716521, 9985710473 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు నిరసన



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు పి.ఆర్.సితో పాటు హెల్త్ కార్డులు వెంటనే విడుదల చేయాలని సబ్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు.

## పాత బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద చంద్రపాటి సత్యనారాయణ - రంగనాయకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు చంద్రపాటి వెంకట రామమోహన్ రావు (రాంబాబు) - ఉదయలక్ష్మి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుర్రె రామసుబ్బారావు, జిట్టా శ్రీనివాసరావు, ఆర్.టి.సి డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్తమాసు సత్యనారాయణ, వక్కలగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ1,31,612లు



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్ట పాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,31,612 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజాటికెట్లు ద్వారా 56,790 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 22,830 శాశ్వత అన్నదాన పథకానికి 42,992 శ్రీస్వామివారి శ్రీపాదకానుక విరాళం 9000 రూపాయలు వచ్చినట్లు శాశ్వత అన్నదాన పథకానికి మండలంలోని డిజిపేట వాస్తవ్యులు మితికెల ఆదినారాయణ, కుమారి దంపతులు 10,116 రూపా యలు దేవస్థానం ధర్మకర్త కొమ్మినేని చినఆదినారా యణకు అందజేసినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దాతలను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే





బాపట్ల, మేజర్న్యూస్: పులివెందులలో 34వ అంతర్జాతీయ జిల్లాల కబడ్డీ పోటీలలో ఈనెల 14,15,16 తేదీల్లో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లాల టీం మూడవ స్థానం కవసం చేసుకున్న సందర్భంగా బాపట్ల మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలో వారిని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అభినందించారు.

## ఒక ఆవుతో పది ఎకరాలు సాగు



కర్లపాలెం, మేజర్న్యూస్: ఒక్క ఆవుతో ఎటువంటి రసాయనాలు వాడకుండా పది ఎకరాల వరకు ప్రకృతి వ్యవసాయం చేయ వచ్చని ప్రకృతి వ్యవసాయ యంబుద్ధం యూనిట్ అధికారి సత్యనారాయణ అన్నారు కర్లపాలెం రెవెన్యూ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆవు పేడ మూత్రం ద్వారా కషాయంను తయారుచేసి పది ఎకరాలలో తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేయవచ్చన్నారు.చెట్ల ఆకులు కుళ్ల బెట్టి ఎరువుగా వాడి నాణ్యమైన ఉత్పత్తులు సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిఆర్లు పి.రవిశంకర్ రెడ్డి,తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దారిమళ్లిన ఉపాధి హామీ పథకం నిధులు



నగరం, మేజర్న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల్లో ఎన్నో అవకతవకలు చోటుచేసుకొని, లక్షలాది రూపాయిలు దారిమళ్ళినట్లు తనిఖీ అధికారులు గుర్తించారు. ఈ నెల 1వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన 17వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికలో 2023వ సంవత్సరం మార్చి నుంచి 2024వ సంవత్సరం మార్చి వరకు జరిగిన పనులను సమీక్షించారు. మండలంలో 27 గ్రామ పంచాయితీలుండగా సాయంత్రం 7 గంటల వరకు ఐదు గ్రామ పంచాయితీలో మాత్రమే తనిఖీ పూర్తయ్యాయి. మిగిలిన పంచాయితీలు ఈ రాత్రంతా కొనసాగవచ్చని తెలుస్తోంది. పనులు చేయకపోయినా చేసినట్లు రికార్డులు సృష్టించటం, కూలీలు రాకపోయినా వచ్చినట్లు మస్టర్లు వేయటంలాంటి ఎన్నో ఆసక్తికరమైన పలు విషయాలు చోటుచేసుకొన్నట్లు గుర్తించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు తనిఖీ అధికారులు ఆయా పనుల్లో జరిగిన అవకతవకలపై ఫీల్డు అసిస్టెంట్లను ప్రశ్నించారు. డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ. విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి పనినీ క్షుణ్ణంగా పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని ప్రజా వేదికకు హాజరైన ప్రజలకు హామీ ఇచ్చారు. ఫీల్డు అసిస్టెంట్లు ఏడు రకాల రిజిష్టర్లు మెయిన్టెయిన్ చేస్తూ, ప్రతి రోజూ కూలీల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఫీల్డు అసిస్టెంట్లు సక్రమంగా పనిచేస్తే అందరికీ ఉపాధి దొరుకుతుందని, జాబ్కార్డులేని వారందరికీ ఇప్పించాలంటూ పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, డ్వామా అసిస్టెంట్ పిడి సిహెచ్. సువార్తమ్మ, ఎస్ఆర్పీ చిరంజీవి అప్పారావు, ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు, ఎపిఓ సుబ్బరాజు, ఎస్టిఎంలు ఎం. కోనయ్య, ఎ. లోకేశ్వరరెడ్డి, విజిలెన్స్ అధికారి శోభన్బాబు, క్వాలిటీ కంట్రోల్ సతీష్, ఆయా పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డు అసిస్టెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బధిరుల పాఠశాలలో సురేంద్రకుమార్ జన్మదిన వేడుకలు



బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల వెదుళ్ళపల్లి బధిరుల పాఠశాలలో సోమవారం అఖండ ఫౌండేషన్ సభ్యుడు గోపిశెట్టి సురేంద్ర కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బధిరుల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థి విద్యార్థుల చేత కేక్ కటింగ్ కార్యక్రమం జరిగినది. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ అన్న సంతర్పణ ఫౌండేషన్ సభ్యులు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూటి అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని నియోజకవర్గంలో ఆపదని ఎవరైనా వస్తే వారికి అన్నం ము ద్దె ఆర్థికంగా ఆదుకుంటూ ఎన్నో సేవా కార్యక్రమాలను అఖ ండ ఫౌండేషన్ నిర్వహిస్తున్నారని వారు తెలిపారు.. అందులో భాగంగా సురేంద్ర కుమార్ జన్మదిన సందర్భంగా బదిరుల పాఠశాలలో అన్నసంతర్పణ చేయటం చాలా సంతోషం ఉం దని అలాగే అతను ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలని సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు పి బాలకృష్ణ, గొర్ల ఆంజనేయ ప్రసాద్, పులిగడ్డ శ్యాం ప్రసాద్, బధిరుల పాఠశాల ప్రిన్సిపల్ , వార్డెన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



తర్లుపాడు, మేజర్న్యూస్: 2024-25 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షలు తర్లుపాడు మండలంలో ప్రశాంతంగా మొదలయ్యాయి. మండల కేంద్రమైన తర్లుపాడులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక పరీక్ష కేంద్రం, తుమ్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మరో పరీక్ష కేంద్రంను ఎంపిక చేశారు. తర్లుపాడు పరీక్ష కేంద్రంలో మొత్తం 173 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 169 విద్యార్థులు హాజరయ్యారు. నలుగురు విద్యార్థులు గైహాజరు అయ్యారని, అలాగే తుమ్మలచెరువు పరీక్ష కేంద్రంలో మొత్తం 158 విద్యార్థులకు గాను 157 మంది విద్యార్థులు హాజరయ్యారని ఒక విద్యార్థి మాత్రమే గైహాజరయ్యారని, అధికారులు తెలియజేశారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా ఎస్సై బి.బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు త్రాగునీటిని ఏర్పాటు చేశారు. తుమ్మల చెరువు పరీక్ష కేంద్రం వద్ద కస్టోడియన్, సెట్టింగ్ స్క్వాడ్ బి.వెంకటేశ్వర్ల నాయక్, పర్యవేక్షణలో విద్యార్థులు ఎటువంటి మాస్ కాపీంగులకు పాల్పడకుండా దగ్గరుండి తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

# వెలిగండ్లలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



వెలిగండ్ల, మేజర్న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్ల రైతు సేవ కేంద్రంలో సోమవారం నాడు కందులు కొనుగోలు కేంద్రాన్ని కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు రమణ మండల టిడిపి సీనియర్ నాయకుడు శ్యామలకాశి రెడ్డి ప్రారంభించారు వారు మాట్లాడుతూ కందులు అమ్ముకోదల్చిన రైతులు రైతు సేవ కేంద్రంలో ప్రభుత్వ మద్దతు ధర క్వింటా 7550 రూపాయలకు అమ్ముకోవచ్చని వారు తెలిపారు మండలంలో రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి మండల రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య మండల టిడిపి నాయకులు చిలకలు వెంకటేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర్లు సాలమన్ రాజ్ రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం పంపిణీ



కర్లపాలెం, మేజర్న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ బాపట్ల ఆధ్వర్యంలో కర్లపా లెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామానికి చెందిన పక్షవాతం తో బాధపడుతున్న వృద్ధుడికి 10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షురాలు శివాజీ రాజు చేశారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ మా వంతు సహాయంగా బియ్యము నిత్యవసర సరుకులు దుప్పట్లు అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కృష్ణ కాంత్, కె,వీరాంజనేయులు, పెనుమెత్స నరసింహ మూర్తిరాజు, హనుమ ంతరావు నాయుడు, పాల్గొన్నారు.

## వేసవి దాహం తీరుస్తున్న అక్షయ హెల్పింగ్ హాండ్స్



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణం గడియార స్థంభం వద్ద జనసేన పార్టీ నాయకులు సాయి ఆధ్వర్యంలో అక్షయ హెల్పింగ్ హాండ్స్ చలివేంద్రాన్ని ప్రారంభించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మందపాటి ఆంధ్రేయ, కుట్టు బోయిన రమేష్, సబినేని కిషోర్, శాలెం, జనసేన పార్టీ నాయకులు పసుపులేటి మహేష్ , వినోద్ , కోకి నరేష్ , ఒంగోలు రాఘవేంద్ర , డిగేలా అజయ్, షేక్ బాజీ, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షలు



పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: దోర్నాల మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సంబంధించి తెలుగు పరీక్ష సజావుగా జరిగిందని. మండల విద్యాశాఖధికారి బి. మస్తాన్ నాయక్ తెలియజేశారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని స్వయంగా పరిశీలించి నిర్వహణ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మౌలిక సదుపాయాలతో పాటు వేసవి దృష్ట్యా విద్యార్థిని విద్యార్థులకు తాగునీరు సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రశ్నపత్రాల భద్రత పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 585 మంది విద్యార్థులకు గాను 581 మంది హాజరువగా 04 విద్యార్థులు పరీక్షకు గైర్హాజరవ్వడం జరిగింది .ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాల నందు 285మందికి గాను282 మంది హాజరువగా 03 విద్యార్థులు గైర్హాజరావ్వటం జరిగింది. రవీంద్ర ఉన్నత పాఠశాల, దోర్నాల నందు 150 మందికి గాను 150 మంది విద్యార్థులు హాజరైయున్నారు, వసంత జూనియర్ కాలేజ్, దోర్నాల నందు 150 మందికి గాను 149 హాజరువగా ఒక్కరు గైర్హాజరైయున్నారు అని ఎంఈఓ బి. మస్తాన్ నాయక్ తెలిపారు.

## పట్టపగలే మహిళ మెడలో చైన్ లాక్కెళ్ళిన దొంగ

పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: దోర్నాలలోని పట్టపగలే ఓ మహిళ మెడలోంచి బంగారు చైన్ ను దుండగుడు లక్కెళ్లాడు. వివరాల్లోకి వెళితే. దోర్నాలలోని స్థానిక వెచ్చ వెంకటసుబ్బయ్య నగర్ రెండో వీధిలో చీదెళ్ల శ్వేత అనే మహిళ సోమవారం సాయంత్రం మూడు గంటల సమయంలో ఇంటి ముందు నించుని ఉంది. గుర్తు తెలియని ఓ వ్యక్తి ఆమె మెడలో నుంచి బంగారు చైన్ లాక్కెళ్లారు. ఈ ఘటన సీసీ కెమెరా లో నమోదయింది. ఎస్ఐ. వి. మహేష్ మాట్లాడుతూ. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి నిందితుడిని పట్టుకునే చర్యలు చేపట్టారు. పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సాగర్ జలాలతో చెరువులు నింపండి: డాక్టర్ లలిత్ సాగర్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామాలలోని చెరువులను సాగర్ నీటితో నింపాలని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఎన్.ఎస్.పి అధికారులను కోరారు. ముండ్లమూరుకు చెందిన రైతులు తమ గ్రామంలో చెరువును ఎన్.ఎస్.పి నీట నింపాలని డాక్టర్ లలిత్ సాగర్‌ను కోరారు. డాక్టర్ సాగర్ వెంటనే అధికారులతో మాట్లాడి చెరువుకు నీటిని విడుదల చేయాలని కోరారు. గతంలో ఎత్తి పోతల పథకాల ట్రాన్స్ ఫార్మర్‌లు చోరీకి గురి అయ్యాయి. వాటి స్థానంలో కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయించాలని డాక్టర్ సాగర్‌ను రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ అధ్యక్షులు సోమే పల్లి శ్రీనివాసరావు, నీటి సంఘము అధ్యక్షులు కంకణాల వెంకటరావు, టిడిపి నాయకులు గుంటుపల్లి రంగ నాయకులు, మేదరమెట్ల వీర నారాయణ, బత్తిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కవచం శక్తి యాప్ : డి.ఎస్.పి




దర్శి, మేజర్‌న్యూస్: శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం అని దర్శి డి.ఎస్.పి బి.లక్ష్మి నారాయణ అన్నారు. దర్శి పోలీస్ సబ్ డివిజన్లో శక్తి టీమ్‌ని డి.ఎస్.పి లక్ష్మీనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం శక్తి యాప్‌ను డి.ఎస్.పి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ శక్తి టీంలో ఒక ఎస్సై ముగ్గురు కానిస్టేబుళ్లు ఇద్దరు మహిళా కానిస్టేబుళ్ళుతో ఈ టీం ఉంటుందని మహిళలకు అత్యవసర పరిస్థితిలో శక్తి టీం అందుబాటులో ఉంటుందని ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. శక్తి యాప్‌లో ఎమర్జెన్సీ బటన్‌ను నొక్కిన వెంటనే ఆ లొకేషన్‌కు శక్తి టీం చేరుకుంటుందని సమస్య పరిష్కరిస్తారని, ప్రతి ఒక్కరూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో యాప్‌ను ఉపయోగించుకోవాలని దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి సీఐ రామారావు దర్శి, ముండ్లమూరు, తాళ్ళూరు, దొనకొండ, కురిచేడు, పొదిలి, కొనకలమెట్ల, తర్లుపాడు ఎస్సైలు యం.మురళి, వై.నాగరాజు, మల్లిఖార్జున రావు, త్యాగరాజు శివ, వేమన్న, రమేష్ బాబు, బ్రహ్మనాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలి

**– ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు –**

చీరాల, మేజర్‌న్యూస్:చీరాల రూరల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం చీరాల తహసిల్దార్ కార్యాలయం వద్ద రిటైర్డ్ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ గోపికృష్ణకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా అధ్యక్షులు బత్తుల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శివప్రసాద్ కోశాధికారి గుత్తి శివకుమార్, భాగీ కృష్ణమూర్తి, శాస్త్రి, అంగలకుదుటి నాగ వీరభద్రాచారి, చుండూరి కృష్ణమూర్తి, బుద్ధి సుబ్బరామయ్య, నరసింహారెడ్డి, హరినాథబాబు, సాల్మన్ రాజ్, హేమసుందర్, తదితరులు పాల్గొన్నారు.

## తొలిరోజు పది పరీక్షలు ప్రశాంతం



ఒంగోలు, మేజర్ న్యూస్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం గట్టి భద్రత మధ్య ప్రశాంత వాతావరణంలో ప్రారంభ మయ్యాయి. రెగ్యులర్ పరీక్షలు 183 కేంద్రాలలో, ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు 23 కేంద్రాల్లో జరిగాయి. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసర మైన అన్ని మౌలిక సదుపా యాలను అధికారులు కల్పించారు. ఒంగోలులోని రామ్ నగర్‌లో ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోని ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# 38 మందికి కారుణ్య నియామకాలు అందజేసిన కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. కారుణ్య కోటాలో అర్హులైన 38 మందికి సోమవారం గ్రీవెన్స్ హాలు ఆమె నియామక పత్రాలను అందించారు. ప్రభుత్వ సర్వీస్‌లోకి వస్తున్నందుకు వారికి శు భాకాంక్షలు తెలిపారు. వృత్తిపరమైన నైపుణ్యం పెంచుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ. బి.చిన ఓబులేసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు : ఏవో

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతు వారీగా వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు రాయితీపై అందించేందుకు సిద్ధంగా ఉందని వ్యవసాయ అధికారి ఎండి. ఫరూక్ తెలిపారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ముండ్లమూరు మండలానికి 48 పనిముట్లకు రూ 7.73 లక్షల రూపాయల రాయితీతో పనిముట్లు అందించడానికి లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందన్నారు. సబ్సిడీపై పవర్స్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, రోటవేటర్, నాగలి, లెవెలింగ్ బ్లేడు, విత్తనం, ఎరువులు ఎదబెట్టే యంత్రం, గట్లు చెక్కే యంత్రం మొదలైన వస్తువులు రాయితీపై ఇవ్వటం జరుగుతుందన్నారు. సన్న చిన్న కారు రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నవారు మండల వ్యవసాయ కార్యాలయంలో నమోదు చేయించుకోవాలని ఏవో తెలిపారు. పూర్తి వివరాలకు వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు.

## పటిష్ట భద్రత మధ్య టెన్త్ పరీక్షలు ప్రారంభం



కొమరోలు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు లోని మూడు పరీక్ష కేంద్రాలలో పటిష్టమైన భద్రత మధ్య పదవ తరగతి పరీక్షలు సోమవారం నాడు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక సీఐ రామకోటయ్య, ఎంఈఓ బివి రత్నం, ఎస్సై నాగరాజు శాఖపరంగా, భద్రతాపరంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా పరీక్షలను ప్రారంభించారు. కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో 173 మందికి గాను 172 మంది హాజరయ్యారని, సర్వైట్ స్కూల్లో 170 మందికి 170 మంది హాజరయ్యారని, నరేష్ రెడ్డి స్కూల్లో 100 మందికి 99 మాత్రమే హాజరయ్యారని, మొత్తం మీద ఇద్దరు గైర్హాజరైనట్లు ఎంఈఓ తెలియజేశారు. పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపర్డెంట్లు గా వెంకటాచారి,ఎస్కే అహమ్మద్, అనురాధాలు వ్యవహరిస్తుండగా, డిపార్మెంటల్ ఆఫీసర్లుగా త్యాగరాజు, జనార్ధన్ రాజు, యు శీనులు నిర్వహించబడ్డారని,వీరందరూ కూడా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎటు వంటి ఇబ్బంది కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అలాగే సోమవారం నాడు జరిగిన పరీక్షకు ఫ్లైయింగ్ స్క్వాడ్ గా శ్రీనివాసరావు వచ్చి తనిఖీ చేయడం జరిగింది. స్థానిక సీఐ, ఎస్ఐల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందిని పకడ్బందీగా పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసి, ఎటువంటి ఆకతాయిలు దుందుడుకు చర్యలు చేపట్టకుండా ముందుగానే 144 సెక్షన్ అమలు చేసి, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

## వై.వి.పిచ్చమ్మ అన్నా, కృష్ణచైతన్య ఘన నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలులో రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ మరణించడంతో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, తనయుడు అన్నా కృష్ణచైతన్య పిచ్చమ్మ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సత్తా చాటిన క్రీడాకారులకు అభినందనలు



చీరాల, మేజర్‌న్యూస్ : ఈ నెల 16 తేదిన తెనాలిలో జరిగిన ఇండియా ఉమెన్స్ లీగ్ జూనియర్, సీనియర్ టైక్వాండో పోటీలల్లో సత్తా చాటిన క్రీడాకారులకు మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రసీద్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. ఈ పోటీలకు 10 జిల్లాల నుండి 150 మంది పైగా క్రీడాకారులు పాల్గొనగా చీరాల పురపాలక సంఘము చెందిన 13 మంది పతకాలు కైవసం చేసుకున్నారు. పతకాలు పొందినటువంటి క్రీడాకారులు జూన్ నెలలో జరుగు సౌత్ జోన్ టైక్వాండో నేషనల్ మీట్‌లో పాల్గొంటారని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ భవిష్యత్తులో క్రీడారంగములో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. ఆడపిల్లలకు ఆత్మరక్షణగా ఎంతగానో దోహదపడుతుందన్నారు. క్రీడాకారులకు శిక్షణ అందించిన శిక్షలకు అభినందనలు తెలిపారు. ఎస్.డి సల్లాఉద్దీన్ , సి.హెచ్ . వెంకట ప్రసాద్, పి.ప్రశాంత్ బాబు, కోచ్‌లను తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు దవాఖానాల్లో వైద్యం నాస్తి

**వైద్యాధికారుల నిర్లక్ష్యంతో ప్రబలుతున్న విష జ్వరాలు**



పొదిలి, మేజర్‌న్యూస్: సర్కార్ దవాఖానాల్లో ప్రజలకు సరైన వైద్య సేవలు అందక విష జ్వరాల బారిన పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం. రమేష్ అన్నారు. సోమవారం సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మండలంలోని కుంచేపల్లి ఎస్సీ కాలనీని ఆయన సందర్శించారు. ఇటీవల యస్.సి.కాలనీలోని ప్రజలు చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ఈ విషయాన్ని తెలిసిన అధికారులు మొక్కుబడిగా వైద్య శిబిరం నిర్వహించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఇటీవల కుంచేపల్లిలో ఒక మహిళకు వైద్యం విషయంలో 108 సిబ్బంది వ్యవహరించిన తీరు చాలా అభ్యంతరకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ కదలని పరిస్థితిలో తీవ్ర అవస్థ పడుతున్న ఆమెను 108లో తీసుకెళ్లేందుకు వాహనాన్ని కనీసం ఇంటి వద్ద కూడా రాకుండా డ్రైవర్ ప్రవర్తించిన తీరు వారి సేవలో నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఈ పర్యటనలో సిపియం పొదిలి ప్రాంతీయ కమిటీ కన్వీనర్ పి.బాలనర్సయ్య, నాయకులు ఎ.శ్రీనివాసరావు, ఆర్. శ్రీనివాస రావు, యన్. వెంకటేశ్వర్లరెడ్డిలు పాల్గొన్నారు.

## మద్దాళి పవన్ జ్ఞాపకార్థం చలివేంద్రం

**మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మద్దాళి పవన్ కుమార్ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని పవన్ తండ్రి శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావు ధర్మపత్ని అంజని దేవి, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మెప్మా కార్యాలయం వద్ద శ్రీ అభయ ఉచిత మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ వై రామ కృష్ణయ్య శ్రీ అభయ ఉచిత మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మహాభాగ్యం అని కొనియాడారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణయ్య కోరారు. ఈ సందర్భంగా ఐదు వేల సేవా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న డాక్టర్ మద్దాళి మాధవరావును ఘనంగా సన్మానించారు. మెప్మా అర్పిలకు ఉచితంగా మినరల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిడిపి నాయకులు ముప్పూరి చలమయ్య, మెప్మా సీఎంఎం రాజేశ్వరి, డి.ఇ.ఓ చిరంజీవి ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు..



## ఎస్‌టిపి ప్లాంట్ ఏర్పాటుతో ప్రజలకు ఇబ్బందులు తప్పవు


చీరాల, మేజర్‌న్యూస్:నియోజకవర్గంలో ఎస్‌టిపి ప్లాంట్( మురుగునీటి శుద్ధి యంత్రం) ఏర్పాటు విషయమై ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడిని చీరాల అభివృద్ధి సాధన సమితి ప్రతి నిధులు కలిసి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో ఎస్‌టిపిప్లాంట్ ఏర్పాటుతో సుమారు 40వేల మంది మురుగునీటితో ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. శీలం రవి కుమార్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు 346 మంది విద్యార్థులు హాజరు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం ప్రారంభమైన పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు మండలంలో 349 మంది విద్యార్థులకు గాను 346 మంది విద్యార్థులు హాజరై ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షాకేంద్రంలో 211 మందికి 208 మంది, రత్నం జూనియర్ కళాశాలలో 138 మందికి 138 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలను ఆయాకేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు చావా శ్రీనివాసులు, అబ్దుల్ సుభాని డిపార్ట్మెంటల్ అధికారులు ఖాజా రంతుల్లా, బాషా పర్యవేక్షించారు.

# 19న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన ఒంగోలులోని శ్రీహర్షిని డిగ్రీ కళాశాలలో 50కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో నిర్వహించబోతున్న సంకల్ప్ - మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ అన్నారు. మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జే. రవితేజ, ఏపిఎస్-ఎస్‌డిసి ఎం. శ్రీను, షేక్ భాష, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఏపిఎస్ ఎస్‌డి ఈ. శ్రీనివాసచారి, హెచ్ఆర్, ఎంఐఎస్, ఏపిఎస్-ఎస్‌డిసి, సాయి ప్రణీత్, ఎన్‌టీవో తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్నతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మెరుగైన అభివృద్ధి జరిగినట్లు సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఒంగోలులో సోమవారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 47సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేగా 41 ఏళ్లు, సీఎంగా 15 సంవత్సరాలు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడం ఉమ్మడి రాష్ట్రంలో ఒక రికార్డ్ అని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రశంసించారు. హైదరాబాద్ ప్రజా రాజధాని, అమరావతి పోలవరం సృష్టికర్త, అభివృద్ధి ప్రదాత, నేటి సీఎం చంద్రబాబు అని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నుండి పంచాయతీలకు మున్సిపాలిటీలకు కేటాయించిన 27 వేల కోట్లు నిధులను దారి మళ్లించకుండా స్థానిక సంస్థలకు కేటాయించి వికేంద్రీకరణకు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టం కట్టారన్నారు. విద్యుత్ వెలుగులను నింపారన్నారు. రహదారుల నిర్మాణాలు, పెట్టుబడులు ఆకర్షణ, ఉద్యోగాలు కల్పన, మహిళా సాధికారత తదితర ఎన్నో రంగాలను నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతగానో అభివృద్ధి చేశారని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్‌లు, కృత్రిమ కాళ్లు అందజేసిన కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో రెగ్యులర్‌గా చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన (ఐటిఐ, ప్రొఫెషనల్ కోర్సెస్, డిగ్రీ, పి.జి, ఆపైన) విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా 23 లాప్ టాప్‌లను జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు 14 కృత్రిమ కాలులను సోమవారం గ్రీవెన్స్ హాలులో అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు మరియు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు జి.అర్చన పాల్గొన్నారు.


## ఘనంగా వీరాంజనేయస్వామి తిరునాళ్ల మహోత్సవం



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని బోధనంపాడు గ్రామంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి తిరునాళ్ల మహోత్సవం సోమవారం అత్యంత కనుల పండగ నిర్వహించారు. ముఖ్యంగా స్వామి వారి భక్తులు బోధనంపాడు, ఆలపాడు, అబ్బాయి పాలెం గ్రామాల ప్రజలు స్వామివారికి ఉదయం నుంచి భక్తిశ్రద్ధలత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధూప దీప నైవేద్యాలతో మొక్కుబడును తీర్చుకున్నారు. శ్రీ వీరాంజనేయ స్వామి అనుగ్రహంతో భూత ప్రేత పిచాచి గ్రహ బాధలు కలిగిన ప్రజలకు తొలగిపోవాలని చక్కటి పరిష్కారం దొరుకునని, పెళ్లయిన గంటలకు స్వామివారిని నమ్మి పూజిస్తే సంతాన ప్రాప్తి కలుగునని భక్తుల నమ్మకం. అలాంటి శ్రీ వీరాంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం భక్తులు సోమవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మధ్యాహ్నం స్వామివారి కమిటీ సభ్యులు భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. జాగారం నిమిత్తం మూడు ఎలక్ట్రికల్ ప్రభలను పాట కచ్చేరి ఏర్పాటు చేశారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను సాయంత్రం భోజనం పాటు పురవీధుల్లో కలయ తిప్పారు.

# ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి

## ఇంటింటికి తిరిగి పన్నులు వసూలు చేసిన అరవింద



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు పట్టణ మేజర్ పంచాయతీలో మార్చి ఆఖరుకు 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని మేజర్ పంచాయతీ కార్యదర్శి జీ.వి.అరవింద అన్నారు. పంచాయతీ కార్యదర్శి జీవీ అరవింద, జూనియర్ అసిస్టెంట్ జి.రత్నకుమార్ పంచాయతీ సిబ్బందితో కలిసి పట్టణంలో సోమవారం ఇంటి పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పన్నుల ప్రక్రియను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. పన్నులు వసూలు చేయడంతో పాటు వాటిని ప్రభుత్వానికి జమ చేయడం అంతే ముఖ్యమన్నారు. జూనియర్ అసిస్టెంట్ జి.రత్నకుమార్, బిల్ కలెక్టర్ కృష్ణవేణి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సకాలంలో ప్రజల ఫిర్యాదులను పరిష్కరించాలి: ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదులకు ప్రాముఖ్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంకు 85 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పలు ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులతో ఎస్పీ ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఎస్పీ ఆయా పోలీస్ స్టేషన్‌ల సంబంధిత అధికారులతో తక్షణమే ఫోన్ కాల్ ద్వారా మాట్లాడి చట్టపరిధిలో సత్వర చర్యలు తీసుకోవాలని, అలాగే పిర్యాదులపై తీసుకున్న చర్యలపై కూడా నివేదిక ఇవ్వవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుంటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, మహిళ పియస్ సీఐ సుధాకర్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, మధుసూదనరావు, కమలాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మహత్యలపై షార్ట్ ఫిల్మ్

## క్విస్ విద్యార్థులకు జాతీయస్థాయిలో బహుమతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తమ సత్తాచాటుతున్నారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, సమాజానికి ఉపయోగపడే అంశాలు చిత్రీకరించడంలో తాము ఎప్పుడూ ముందే అని మళ్లీ మళ్లీ నిరూ పిస్తున్నారు. జాతీయస్థాయి ఫెస్ట్‌లో తమ సత్తాచాటారు. ఆత్మహత్యలపై నివారణపై క్విస్ విద్యార్థులు చిత్రీకరించిన సందేశాత్మక షార్ట్ ఫిలిమ్‌కి మొదటి బహుమతి లభించింది. పద్మావతి మహిళా యూనివర్సిటీలో విరించి - 2025 పేరుతో ఫెస్ట్ ఏర్పాటుచేసి పలు పోటీలు నిర్వహించారు. దాంట్లో పాల్గొన్న క్విస్ విద్యార్థులు యాచవరపు జాషువా డానియల్, మన్నెపల్లి సుప్రియ, కట్టా జాహ్నవి, కట్టా సృజన, పాతపాటి రేష్మిత, గిరిశాల మధులత మొదటి బహుమతి సాధించారు. ఆత్మహత్యల నివారణపై వాళ్లు తీసిన షార్ట్‌ఫిలిమ్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులను క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి దేవి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ ఈహెచ్‌వోడీ డాక్టర్ బుజ్జిబాబు, ఐటీ హెచ్ వోడీ డాక్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సుకు పలు శాఖల అధికారుల గైర్హాజరు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి ముఖ్యంగా తాహసిల్దారు వేమూరి ఆదిలక్ష్మి, ఎంపీడీవో డి.సురేష్ బాబు, ప్రధాన అధికారులు మాత్రమే హాజరవుతున్నారు. ఇతర శాఖల అధికారులు కొందరు పేరుకే హాజరవుతున్నారు. మరికొన్ని శాఖల అధికారులు తరచూ గైర్హాజరవుతున్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఇతర జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే స్పందన కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు పలువురు దుమ్మా కొడుతున్నారు. అన్ని శాఖల అధికారులు ఈ స్పందన కార్యక్రమానికి హాజరు కావలసి ఉండగా తరచు వారు గైర్హాజరవుతున్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో ఈదర విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతీ బాయ్, ఆర్డబ్ల్యుఎస్‌శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు మాత్రమే హాజరయ్యారు. పేరుకే స్పందన అధికారులు నామమాత్రం హాజరవుతున్నారు. ప్రతి సోమవారం సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా ఈ మేరకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా పలు రంగాల అధికారులు స్పందనకు హాజరుకాకుండా కిందిస్థాయి సిబ్బందిని నామమాత్రంగా పంపిస్తూ చేతులు దులుపుకుంటున్నారు.

## ప్రశాంతంగా జరిగిన తెలుగు పరీక్ష



వెలిగండ్ల మేజర్ న్యూస్ సోమవారం జరిగిన పదో తరగతి పరీక్షలు స్థానిక జిల్లా హై స్కూల్ నందు తొలి రోజు తెలుగు పేపర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు మండలములోని మొగులూరు ఇమ్మడి చెరువు పి నాగులవరం గుడిపాడు పల్లి రాళ్లపల్లి నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ సంబంధించిన వెలిగండ్ల హై స్కూలు స్థానిక కస్తూర్బా పాఠశాల నందు చదువుతున్న 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు 400 మంది పరీక్షలు రాయాల్చుండగా 397 మంది పరీక్షలు హాజరైనట్టు ముగ్గురు గైరాజరిగినట్టు మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్ తెలిపారు పరీక్షలు జరుగుతున్న టైంలో 9 గంటలప్పుడు ఫ్లేయింగ్ స్క్వాడ్ తనిఖీ చేశారు స్థానిక తాసిల్దార్ సువర్ణ తనిఖీ చేశారు మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినది స్థానిక ఎస్సై మధుసూదన్ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో హైస్కూల్ పరిసర ప్రాంతాల్లో వన్ పార్ట్ ఫోర్ సెక్షన్ విధించి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించారు

## దివ్యాంగులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి: గోగన



బాపట్ల, మేజర్న్యూస్: మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనవాణి కార్యక్రమంలో జనసేన పార్టీ మంగళగిరి సమన్వయకర్త, చేనేత కార్పొరేషన్ చైర్మన్, ఏపీ మెడికల్ సర్వీసెస్ %డ% ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ని సోమవారం జనవాణి కార్యక్రమంలో కలిసి వినత పత్రం అందించిన జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నామినేట్ పదవుల్లో దివ్యాంగుల కార్పొరేషన్ లో జనసేన పార్టీలో పనిచేస్తున్న దివ్యాంగులకు అవకాశం కల్పించాలని కోరారు. పొన్నూరు దివ్యాంగుల నాయకుడు షేక్ సుభాని పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు ఊరట



మార్కాపురం, మేజర్న్యూస్: పట్టణంలోని ఈద్గా ఉత్తర దిశగా గత నలభై ఏళ్లుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న చిరు వ్యాపారస్తులను గత మూడు నెలల క్రితం అధికారులు తొలగించగా మళ్లీ వారికి జీవనోపాధి కల్పించాలని కోరుతూ సబ్ కలెక్టర్ బిఎస్ వెంకట్ త్రివినాధ్‌కు మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులు వినతిపత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు. సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మార్కాపురం మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు కూడా వారి పరిస్థితిని అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో గతంలో ఉన్న విధంగా బంకులు వేసుకోవడానికి ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్‌కి దుశ్శాలువాతో చిరు వ్యాపారులు చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మండలాల ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించిన కలెక్టర్



బాపట్ల, మేజర్న్యూస్: గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ లను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి అన్ని మండల ఎంపీడీఓ లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే పలు సర్వేలపై ఎంపీడీఓ లను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సర్వేలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, అంకితభావంతో పూర్తిచేసే విధంగా సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని అన్నారు. సర్వేలను 100% త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలనీ అన్నారు. అంగన్వాడి సిబ్బంది, ఏఎన్ఎం ల సమన్వయంతో ఆరు సంవత్సరంలోపు ఉన్న పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలని అన్నారు. సచివాలయ సిబ్బంది సెక్రటరీలతో సమన్వయంతో పని చేసే విధంగా చూడాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉన్నా కూడా ఆధార్ చేయించకపోవడం గల కారణాలపై ఆరా తీశారు. వెనువెంటనే ఆధార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలను ఆదేశించారు. పాఠశాలల తనిఖీల సర్వేలో ఎక్కువ మండలాలు తనిఖీ చేయుటలో వెనుకబడి ఉన్నాయని, ఆ సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఐ వి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ఎంపిడిఓ లకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. సర్వే నివేదికలను రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సిబ్బంది సర్వేలను పూర్తిస్థాయిలో చేయుటకు ఎంపిడిఓలు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. డిఆర్డిఏ పిడి పద్మ, బాపట్ల డి.ఎల్.డి.ఓ విజయలక్ష్మి, చీరాల డి ఎల్ డి ఓ పద్మావతి, వీక్షణ సమావేశం ద్వారా అన్ని మండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.

# డిఎంహెచ్‌వో కార్యాలయం ముందు హెల్త్ ఆఫీసర్ అసోసియేషన్ ధర్నా



బాపట్ల మేజర్ న్యూస్: పర్చూరు నియోజకవర్గం యద్దనపూడి మండల పిఎసిసిలో నీ జాగర్లమూడి గ్రామం నందు సిహెచ్ఓ గా పని చేస్తున్న పి సరోజినీ పై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి హర్ష వేధింపులు గురి చేస్తున్నారని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద సోమవారం బాధితురాలకు మద్దతుగా ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజిని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పీఏసీసీలో పని చేస్తున్నటువంటి సిహెచ్ ఓ ల పై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి హర్ష వేధింపులు భరించలేని స్థాయికి వచ్చాయని, జీతాన్ని కూడా హోల్డ్లో పెట్టి మానసిక, శారీరక దోషారోపణలు చేస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్నాడని అన్నారు. అదేవిధంగా పిహెచ్సిసి లో పనిచేయకుండా ట్రాన్స్ఫర్ చేపిస్తానని ఎవరు అడ్డుకుంటారో చూస్తారని బెదిరింపులకు గురిచేసి మానసికంగా హింసించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిహెచ్ఓ పి సరోజినీ పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్ష పై తగు చర్యలు తీసుకొని బాధితురాలకు న్యాయం చేయాలని అలా జరగని పక్షంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పులి ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మౌనిక, షైనీ మేఘన సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారుల సమావేశంలో ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: వేమూరు నియోజకవర్గంలోని 5 మండలాల విద్యాశాఖ అధికారుల తో సోమవారం రివ్యూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనందబాబు పాఠశాల రీ కన్స్ట్రక్షన్ గురించి అధికారులతో సమీక్షించారు. నియోజకవర్గంలో స్కూల్ రీకన్స్ట్రక్షన్ ప్రాసెస్ మొదలుపెట్టారని,60 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలను మోడల్ ప్రైమరీ స్కూల్ గా స్ట్రక్చర్ చేసి ఆపంచాయతీలో ఉన్న పాఠశాలల్లో 3,4,5 వ తరగతి విద్యార్థులను మోడల్ ప్రైమరీ స్కూల్ కి అటాచ్ చేస్తున్నట్లు,మొత్తం 12 మోడల్ ప్రైమరి స్కూల్స్ ఉండగా చుండూరు మండలం దుండిపాలెం గ్రామం లోని అప్పర్ ప్రైమరీ స్కూల్ ను హైస్కూల్ గా ప్రమోట్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. గ్రామాలలో ఉన్న పాఠశాలల నుండి 3,4,5 తరగతుల విద్యార్థులు ను పంచాయితీ యూనిట్ గా ఏర్పాటు చేసిన మోడల్ ప్రైమరి స్కూల్ కి పంపటం వలన మిగతా పాఠశాలలల్లో 1,2 తరగతుల విద్యార్థులు మాత్రమే ఉంటారని,దీని పైన గ్రామస్తులు,విద్యాకమిటి ల నుండి వచ్చిన అభ్యంతరాలను శాసన సభ్యులు ఆనందబాబు కు 5 మండలాల విద్యాశాఖ అధికారులు వివరించారు.

# కలెక్టర్ అర్జీ ఇచ్చిన సమాజవాది పార్టీ మేధా శీను



బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు సహచర పార్టీ నాయకులతో కలిసి రాబోయే ఎన్నికలలో భారతదేశంలో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ ప్రవేశపెట్టాలని గ్రీవెన్స్ దాఖలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో జరిగిన పత్రికా సమావేశంలో మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత లోక్ సభ సభ్యుల సంఖ్యకు సంబంధించి భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ తరువాత మూడవ అతిపెద్ద పార్టీ అయినటువంటి సమాజవాది పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఇటీవల లోక్ సభలో మాట్లాడుతూ తమ పార్టీ ఉత్తర్ ప్రదేశ్ లోని 80 కి 80 లోక్ సభ స్థానాలు గెలిచినప్పటికీ ఈవీఎంల కంటే తాను బ్యాలెట్ సిస్టం మాత్రమే ఉండాలని కోరుకుంటానని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇతర ఇండియా అలయన్స్ కూటమి సభ్యుల హర్షద్వానుల మధ్య ప్రకటించడం జరిగిందన్నారు. ఎలాన్ మస్క్ టెస్లా కంపెనీ సీఈఓ ఈవీఎంల వాడకము హై రిస్క్ తో కూడుకున్నది అని ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఇన్ని అనుమానాలు, హ్యాకింగ్ సంబంధించి ఆరోపణలు మొదలైనవి ఉన్న దృష్ట్యా రాబోయే ఎన్నికలలో ఈవీఎంలు రద్దుచేసి బ్యాలెట్ తో ఎన్నికలు జరిపించాలని సమాజవాది పార్టీ డిమాండ్ చేస్తున్నట్టు తెలియజేశారు. సమాజవాది పార్టీ నాయకులు మోర్ల చిన్న వెంకటేశ్వరరావు, కాండ్రు శరత్ కుమార్, జయ రావు, పేగుల నాగరాజు పాల్గొన్నారు.

## జార్జి ఇంజనీరింగ్ కళాశాల ఎమర్జ్ 2025 పోస్టర్ ఆవిష్కరణ

మార్కాపురం రూరల్, మేజర్న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల 19 జాతీయ టెక్నో కల్చరల్ ఫెస్ట్ ఎమర్జ్ -2025 పోస్టర్‌ను మాజీ మంత్రి కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ ఆదిమూలపు సురేష్ సోమవారం



ఆవిష్కరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కృత్రిమ మేధస్సు ముఖ్య అంశంగా ఈ నెల 21, 22న కళా శాల ప్రతిష్టాత్మకమైన 19వ జాతీయ సాంకేతిక సాంస్కృతిక సదస్సు ఎమర్జ్ -2025ను నిర్విస్తున్నట్లు వారు తెలియ జేశారు. ఈ ఎమర్జ్‌కి కూడా సీఎస్ఈ, ఈసిఇ హెడ్స్ డాక్టర్ పీపీ సాధునాయక్, ప్రొ.ఆదిసత్య నారాయణ కన్వీనర్లుగా ఉన్నారని జెఎన్టీయూ కాకినాడ నుండి, వివిధ కళాశాలల నుండి ప్రొఫెసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగ అధిపతులు, అకడమిక్ కౌన్సిల్ పాల్గొన్నారు.

## నవోదయం 2.0 గోడపత్రిక ఆవిష్కరించిన కలెక్టర్



బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో నాటు సారా నిర్మూలన కొరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన నవోదయం 2.0 ప్రోగ్రాం కార్యాచరణలో భాగంగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళీ బాపట్ల జిల్లా నవోదయం 2.0 గోడపత్రికలను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఆర్డిఓ పి గ్లోరియా, బాపట్ల జిల్లా ప్రోహిబిషన్ , ఎక్సైజ్ అధికారి జి. దేవదత్తో, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. వెంకటేశ్వర్లు, బాపట్ల ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ పాలపర్తి గీతిక, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు



కర్లపాలెం, మేజర్న్యూస్: మండల పరిధిలోని మూడు పరీక్ష కేంద్రాల్లో సోమవారం నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కర్లపాలెం మండలం నుంచి మొత్తం 446 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాస్తున్నారు. వీరిలో 14 మంది సోమవారం జరిగిన పరీక్షకు గైరహాజరైనట్లు ఎంఈఓ మనోరంజని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద కర్లపాలెం ఎస్సై రవీంద్ర ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రైవేటు వ్యక్తులు ఎవరు పరీక్ష హాల్లోకి వెళ్ళకుండా గేట్ల వద్ద హాల్ టికెట్ ను తనిఖీ చేసి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోని పంపించారు. మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతం గా ముగిసింది. మండల పరిధిలోని చింతాయపాలెం ఎం.వి.రా జుపాలెం,యాజలి పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిస్కార వేదికలో రెండు అర్జీలు



కర్లపాలెం, మేజర్న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెండు అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ సుందరమ్మ తెలిపారు. కర్లపాలెం రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలం దొంగ రిజిస్ట్రేషన్ జరిగినట్లు సరిచేయాలని కొత్తనందాయపాలెం గ్రామానికి చెందిన సయ్యద్ బషీర్ ,నర్రవారిపాలెంకు చెందిన సలగల కోటయ్య సర్వే నెంబర్ 271 పొలం దిబ్బను సర్వే నిర్వహించి తమకు అప్పజెప్పాలని అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ సుందరమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, ఏ పి ఎం శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ డిఏలు, ఐఆర్ ప్రకటించాలి
### ఎ.పి.టి.ఎఫ్ డిమాండ్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నూతన ప్రభుత్వం పై ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టుకుంటే ఆశలు, అడియాశలు అయినాయి. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఉగాది కానుకగా పెండింగ్ డిఏలు, ఐ.ఆర్ వెంటనే ప్రకటించాలనిబీ అన్ని రకాల బకాయిలు ఈనెలాఖరు లోపు చెల్లించాలని రాష్ట్ర కార్యదర్శి కె.వి.జి.కీర్తి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు బి.వెంకట రావు, జిల్లా అదనపు కార్యదర్శి యస్.హెచ్. కబీర్, జిల్లా నాయకులు డి.వెంకటేశ్వర్లు, టి.పాండు రంగ స్వామి, జి.పాండు, మండలాల నాయకులు దేవసహాయం, డి.వి.పిచ్చయ, ఎమ్.వి.రమేష్, ఎస్.ఖాదర్ వలి, ఎస్‌కె నూర్ అహమ్మద్ తదితరులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సేవలు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగించుకుంటూ, సమస్యల పరిష్కారంలో సాచివేత వైఖరి అవలంబించటం తగదన్నారు.పంచాయతీకి ఒక మోడల్ స్కూల్, విద్యార్థుల సంఖ్యకు సంబంధం లేకుండా ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తద్వారా పేద, మధ్య తరగతి ప్రజల బిడ్డలకు న్యాయం చేయాలని తెలిపారు. ఎన్నికలప్పుడు అధికారం కోసం విద్యారంగ పరిరక్షణ కోసం, ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం చేసిన వాగ్దానాలను అమలుచేసి అభిమానం పొందాలని పేర్కొన్నారు. అంతే గాకుండా ఎ.పి.టి.ఎఫ్‌బీ ఎ.పి విద్యా పరి రక్షణ కమిటీబీ ఫ్యాప్టో, ఎ.పి జె.ఏ.సి ప్రభుత్వం ముందుంచిన సమస్యలు పరిష్కారం చెయ్యాలని కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతుల రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం సహా పలు గ్రామాలలో అపరిష్కృతంగా ఉన్న రైతు రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని సోమవారం సిపియం అనుబంధ రైతుసంఘం మండల కమిటీ నాయకులు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం స్పందన కార్యక్రమంలో విన్నవించారు. ఈ సందర్భంగా మండలంలో రెవెన్యూ సిబ్బంది కొందరు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రాజకీయ నాయకుల ఒత్తిడికి తలొగ్గి ఒకరిపేరు మీద ఉన్న భూములను మరొకరిపేరు మీద కంప్యూటరీకరణ చేయడం సక్రమంగా ఉన్నా రైతుల సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇందుకు ఉదాహరణగా సిఎస్ పురం పట్టణానికి చెందిన సంగిశెట్టి పెదఅల్లూరయ్య భార్య ఓబులమ్మ పేరుమీద భూమికొని రిజిస్టర్ డాక్యుమెంట్లు వీఆర్వోకు ఇచ్చి నాలుగునెలలు గడుస్తున్నా ఇంతవరకు కంప్యూటరీకరణ చేయలేదని అదేవిధంగా చిన్నసన్నకారు రైతు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలేదని మండలంలోని పలుగ్రామాలలో అక్రమంగా భూములను ఆక్రమించుకుని ఆన్లైన్ చేసుకున్న చర్యలు తీసుకోలేదని సమాచార హక్కు చట్టం కింద వివరాలు అడిగినా కాలయాపన చేస్తున్నారని మండలంలోని రైతుల రెవెన్యూ సమస్యలపై ప్రత్యేకదృష్టితో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు రైతు సంఘం నాయకులు యం.రత్నారెడ్డి తెలిపారు.

## అర్హుల పెన్షన్ల తొలగింపు చర్యలు మానుకోవాలి
### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.రఘురామ్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం త్రిపురాంతకం మండలంలోని మేడపి గ్రామన్ని సందర్శించడం జరిగింది. గ్రామంలో అంబేద్కర్ నగర్‌ని పరిశీలించగా అక్కడ దళితుల సమస్యలు అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో కనిపిస్తా ఉన్నాయని వారు తెలియజేశారు. రోడ్లపై కాలువలు లేక ఇళ్లల్లో వాడుకున్న నీళ్లు రోడ్లమీద తాండవిస్తా ఉన్నాయి మరోవైపు కాలనీ ఏర్పడి 45 సంవత్సరాలు అయిన్నప్పటికీ నేటికీ మంచినీళ్లు లేక దళితులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారని ప్రభుత్వం నిర్మాణం చేసిన ఒక్క బోరు కూడా మంచినీటి పైపులు బోరు రిపేర్లు కాక పక్కనే పడవేసి ఉన్నారుని దీంతో దళితులు బబుల్ వాటర్ కొనుక్కొని తమ జీవనాన్ని సాగించాల్సిన పరిస్థితి వస్తుందని బి.రఘురాం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తెలియజేశారు. వైటి ఆంజనేయులు సిపిఎం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ వెరిఫికేషన్ పేరుతో అర్హులైన పెన్షన్ దారులను అనర్హుల జాబితాలో చేరుస్తూ గతంలో పెన్షన్ తీసుకుంటూ ప్రస్తుతం వెరిఫికేషన్‌లో పెన్షన్ రాకుండా కోల్పోయిన బాధితులను సిపిఎం చైతన్య ప్రచార యాత్ర వారిని సందర్శించిందని మేడేపి గ్రామానికి చెందిన ఓమన వెంకటనారాయణకు 20 సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చి అంబేద్కర్ కాలనీలో జీవిస్తా ఉంటే అనేక సంవత్సరాలనుండి పెన్షన్ వస్తుందని నేడు పెన్షన్ వెరిఫికేషన్ పేరుతో తనకు వచ్చే పెన్షన్ను తీసివేశారని వారు తెలియజేశారు. నిజమైన అర్హులను వెరిఫికేషన్ పేరుతో అర్హులను పెన్షన్ నుండి తొలగించే ప్రయత్నం చేయటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో వై.టి ఆంజనేయులు లాభాను లాజరు తదితరులు పాల్గొన్నారు.



## ఫేస్‌లో ఘనంగా ముగిసిన 'పి.సి.బి డిజైన్' వర్క్‌షాప్

టంగుటూరు, మేజర్‌న్యూస్ : స్థానిక ఫేస్ ఇంజనీరింగ్ కాలేజీలో త్రిపుల్ ఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విధ్యార్థులకు 'పి.సి.బి డిజైన్' మీద వర్క్ షాపు మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు ముఖ్య అతిథిగా యస్.వి. టెక్నాలజీస్, నెల్లూరు, మేనేజింగ్ డైరెక్టర్ బి. వెంకట సుమంత్ పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రస్తత కాలంలో పి.సి.బి డిజైన్ కు ఉన్న ప్రాముఖ్యతను ఆయన వివరించారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్. మద్దిశెట్టి. శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత కాల టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. అదే విధంగా కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్. జి.వి.కె మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సర్క్యూట్ డిజైనింగ్‌కు చాలా ప్రాముఖ్యత ఉందని, ఇటువంటి అవగాహనా సదస్సులు ఎంతో ఉపయోగదాయకమని పేర్కొన్నారు. కాలేజీ మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపుల్-ఈ విభాగాధిపతి బి. నాగరాజు, కో-ఆర్డినేటర్ బి.విజయ్ చంద్ర, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## హార్ట్ ఎటాక్ రాకుండా టీకా.. చైనా శాస్త్రవేత్తల ఘనత!

### గుండెపోటు రాకుండా అడ్డుకునే


### టీకాను అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తలు

### ఎలుకల్లో చేసిన ప్రయోగం విజయవంతం

### గుండెకు రక్తాన్ని సరఫరా చేసే నాళాలను క్లియర్ చేసే వ్యాక్సిన్

ఇటీవలి కాలంలో చిన్నాపెద్దా తేడా లేకుండా అందరినీ హార్ట్ ఎటాక్ కబళిస్తోంది. అప్పటి వరకు ఆడుతూ, పాడుతూ సంతోషంగా గడిపిన వారు ఒక్కసారిగా కుప్పకూలి మరణిస్తున్నారు. చిన్నారులు కూడా గుండెపోటుతో మరణిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే సమస్య ఉంది. ఈ నేపథ్యంలో గుండెపోటును ముందుగానే అడ్డుకునే వ్యాక్సిన్ మార్కెట్లోకి వచ్చే అవకాశం సమీప దూరంలోనే ఉంది. ఈ విషయంలో చైనా పరిశోధకులు చేసిన ప్రయోగం సత్ఫలితాలు ఇచ్చింది. గుండెకు రక్తాన్ని చేరవేసే నాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా ఈ వ్యాక్సిన్ నిరోధిస్తుంది. నాన్‌జింగ్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ఈ టీకా ఎలుకలపై ప్రయోగించగా సత్ఫలితాలు ఇచ్చింది. అథెరోస్క్లెరోసిస్ నివారణలో ఈ టీకా అద్భుతంగా పనిచేసింది.

రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నే అథెరోస్క్లెరోసిస్ అంటారు. దీనివల్ల గుండెకు రక్తసరఫరాలో ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా స్ట్రోక్, గుండెపోటు వస్తాయి. ఈ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా కొన్ని లక్షల మంది మరణిస్తున్నారు. ఈ నేపథ్యంలో అథెరోస్క్లెరోసిస్‌కు అడ్డుకట్ట వేసేందుకు చైనా శాస్త్రవేత్తలు చేసిన ఈ ప్రయోగంలో మెరుగైన ఫలితాలు కనిపించాయి. ఈ వ్యాక్సిన్ ఇచ్చాక తెల్ల రక్త కణాలు క్రియాశీలమై యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తాయి. తద్వారా రోగ నిరోధకశక్తి మెరుగుపడి రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా చేస్తుంది. కాగా, మన దేశంలో 40-69 వయసు వారిలో మరణాలకు 45 శాతం హార్ట్ ఎటాకే కారణమని తేలింది.



## ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి, నిరుద్యోగ భృతి ఇవ్వాలి
### - మీకోసంలో ఏఐవైఎఫ్ బృందం వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖ, పోస్టులు భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం కలెక్టరేట్ మీకోసంలో వినతి ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారు. కానీ నోటిఫికేషన్ వెలుబడలేదు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు రూ 3000 రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్. రామాంజి యాదవ్, హరికృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర యాదవ్‌ని విడుదల చేయాలి: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రామచంద్ర యాదవ్‌ను అరెస్టు చేయడం ఏమిటని 139 బీసీ కులాల జేఏసీ రా ష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు సోమవారం తెలిపారు. అలిపిరి నుండి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి పాదయాత్రగా వెళుతున్న రామచంద్ర యాదవ్‌ను మధ్యలో అరెస్ట్ చేయటం ఏమిటని, తిరుమలలో ఫైవ్ స్టార్ హెూటల్‌కు పర్మిషన్ ఇవ్వడం, దేవస్థాన పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగటం, దేవుని అపవిత్రం చేస్తున్నందుకు నిరసనగా వందలాదిమంది భక్తులతో పాదయాత్ర చేయటంలో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే విడుదల చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ఆయన తెలిపారు. ఎప్పుడైతే టీటీడీ బోర్డులో రాజకీయ నాయకులు బోర్డు మెంబర్లుగా లేనప్పుడు మాత్రమే దేవస్థానంలో ఎలాంటి అవకతవకులు జరగవని శ్రీనివాసులు చెప్పారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన డిఎల్‌పిఓ భాగ్యవతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని దూపాడు గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని డీపీఓ వెంకట నాయుడు, మార్కాపురం డిఎల్‌పిఓ భాగ్యవతి పరిశీలించారు. ఈ సందర్భంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని త్వరగతిన అందుబాటులో తీసుకురావాలని తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి వాటి ద్వారా వచ్చే సంపద లాభాలను ప్రజలకు వివరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ నాసర్ రెడ్డి ఒంగోలు టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి, దూపాడు గ్రామ సర్పంచ్ ఎనిబెర అనూష, ఈవోపీఆర్డీ రామసుబ్బయ్య, పంచాయత్ సెక్రటరీ బాలకోటయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విజుబుల్ పోలీసింగ్

కొండపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సోమవారం కొండపి ఎస్సై బి.ప్రేమ్ కుమార్ తన సిబ్బందితో కలసి కొండపి మండలంలో విజుబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు. పత్రాలు సరిగా లేనటువంటి వాహనాలకు జరిమానా విధించడం జరిగిందన్నారు.